

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త : మాజీ మంత్రి జీవన్ రెడ్డి సేవలు బిఆర్ఎస్ పార్టీకి ఎంతో అవసరమని, బిఆర్ఎస్ పార్టీలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి చేరాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు.ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ పార్టీ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం జగిత్యాలలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 10, ఏప్రిల్ 2026 16 పేజీలు


# మాజీ మంత్రి జీవన్‌రెడ్డి సేవలు బీఆర్ఎస్ పార్టీకి అవసరం



అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్ధాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పడి నుంచో ఉన్నదని అన్నారు. రెండు సందర్భాల్లో నా కండ్ల ముందు జరిగినయ్ గుర్తొస్తున్నాయన్నారు. 2014 జూన్ 2న కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల్లో వారి మొట్టమొదటి అధికారిక ప్రకటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోనే మొదలైంది. ఆ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక ఆడిటోరియంలో మీటింగ్ జరిగింది. జీవన్ రెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ నాయకుడు, ప్రతిపక్షానికి సంబంధించిన శాసనసభ్యులు..

2 లో..

**నిబద్ధత ప్రజాసేవకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**బిఆర్ఎస్ పార్టీలో చేరాలని ఆహ్వానిస్తున్నాం**

**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



2 లో..

# బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల పాలు

**బిఆర్ఎస్ మేనిఫెస్టోలో ఒక్క పథకం అమలు చేయలేదు**

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదు**

**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు**

**ప్రభుత్వ పథకాల అమలులో ముందంజ**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:
బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల పాలుతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు..జగిత్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం తెలంగాణ రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్

# అంతర్గాం తహాశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ ట్రాప్!!

**రూ.10 వేల కోసం రైతును వేధించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్!!**

**ఏసీబీ వలలో రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన అధికారి**



2వ పేజీలో...

గోదావరిఖని ,ప్రభాతవార్త:
పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం తహశీల్దార్ కార్యాలయం అవినీతి కేంద్రంగా మారుతున్నట్లు మరో ఘటన రుజువైంది. భూమి ఎంక్వయిరీ పనిలో సహాయం చేస్తానంటూ రైతు వెంకటస్వామి నుంచి రూ.10,000 లంచం డిమాండ్ చేసిన రెవెన్యూ ఇన్స్పెక్టర్‌ను ఏసీబీ అధికారులు గురువారం పట్టుకున్నారు.రైతు ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు ముందుగానే ప్రణాళిక రచించి వల పన్నారు. డబ్బులు స్వీకరిస్తున్న సమయంలో అధికారిని రెడ్‌హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నారు. ఘటన స్థలంలోనే విచారణ చేపట్టి ప్రాథమిక ఆధారాలు సేకరించారు. ఈ దాడిని ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ నేతృత్వంలో నిర్వహించారు. కేసుపై మరింత లోతైన దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు.




## మాజీ మంత్రి జీవన్‌రెడ్డి సేవలు బిఆర్ఎస్ పార్టీకి అవసరం

మొదటి పేజీ తరువాయి..

కానీ కేసీఆర్ స్వయంగా ముందు జీవన్ రెడ్డికి మైక్ ఇవ్వండి అని చెప్పివారి మైక్ అందిస్తే వారు నేరుగా అభినందనలు చెప్పి జగిత్యాల ప్రజల తరపున నేను మిమ్మల్ని ఒకటి అడగ దలచుకున్నా బోర్నపల్లి గ్రామానికి సంబంధించి ఒక బ్రిడ్జి కావాలని ఒక్క మాట చిన్నగా అడిగారు. అప్పుడే మేం కొత్తగా మంత్రులైనం. కేసీఆర్ ఎట్లా స్పందిస్తరు చూస్తా ఉన్నం. సాధారణంగా చూస్తాం.. పరిశీలిస్తాం. అని చెప్పొచ్చు. జీవన్ రెడ్డి మీదున్న గౌరవం, ప్రేమ ఎట్లాంటిదంటే.. కేసీఆర్ రూ.75 కోట్ల బ్రిడ్జిని అక్కడికక్కడే మంజూరు చేసి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి మంజూరు చేసిన బ్రిడ్జిని ఇచ్చారన్నారు..2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు, కాంగ్రెస్‌లోనే కొనసాగుతా అని అన్నారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల విషయాలపై చాలా గట్టిగా మాట్లాడే నాయకుడు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ చాలా ముఖ్యమైనదని, దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డి ఇద్దరూ కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం. కానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలో (అప్పుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి) సహకార వ్యవస్థలో అక్కడి షుగర్ మిల్లులు చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నయ్.టెస్కాబ్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు రవిందర్ రావు కూడా ఇక్కడే ఉన్నరు. అట్లా కో ఆపరేటివ్ వ్యవస్థను బాగు చేస్తే బాగుంటది జీవన్ రెడ్డి ఒకవేళ మీకు కావాలనుకుంటే ప్రభుత్వం నుంచి రూ.250 నుంచి 300 కోట్లు పెట్టేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నామని.. అవసరమైత మీరే దానికి చైర్మన్‌గా ఉండండి.. అని చెప్పి నిండు శాసనసభలో కేసీఆర్ ఆనాడు జీవన్ రెడ్డి కి ఎలాంటి భేషజానికి పోకుండా ఓపెన్‌గా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు.అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 10 సంవత్సరాలు మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో మెరుగైన పాలన చేశారని, రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో తిరోగమన దిశగా పరిపాలన ఉన్నదని ప్రజలు మళ్ళీ కేసీఆర్ అధికారంలోకి రావాలని కోరుతున్నారని మిత్రులను ప్రజలను ప్రజాప్రయసేశానని కెసిఆర్ నాయకత్వంలో పనిచేసే అవకాశం మాకు వచ్చిందని పేర్కొన్నారు, రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రైతులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి బాధలు చూడలేకపోతున్నానని పేర్కొన్నారు. జీవితం చివర అంకంలో ఉన్నదని ప్రజాసేవ చేసే ఆలోచనలో ఉన్నానని అందుకోసమే టిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నానని ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సేవ చేసే అవకాశం కలుగుతుందని భావనతో మాజీ సీఎం కేసీఆర్ తో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.రెండు మూడు రోజులలో మాజీ సీఎం కేసీఆర్ ను కలిసి పాత విషయాలు కొత్త విషయాలు చర్చించుకున్న తర్వాత బి ఆర్ఎస్ పార్టీలో చేరే విషయం తేదీని ఖరారు పేర్కొన్నారుఅంతకుముందు జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది. మాజీ మంత్రి కేటీఆర్ వెంట మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్సీ ఎల రమణ, కరీంనగర్ కోరుట్ల హుజురాబాద్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్ డాక్టర్ సంజయ్ కౌశిక్ రెడ్డి నాయకులు బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి దామోదర్ రావు వినోద్ కుమార్, జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు వసంత సురేష్ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల పాలు

మొదటి పేజీ తరువాయి..

మాట్లాడుతూ గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల పాలు కావడంతో పాటు ఆ పార్టీ రెండు మేనిఫెస్టోలలో ఇచ్చిన వాగ్దానాలలో ఒక్క పథకం పూర్తి సాయిలో అమలు చేయలేదని పేర్కొన్నారు మాజీ సీఎం కేసీఆర్ దళితుల ముఖ్యమంత్రి చేస్తానని ఉద్యోగాలు ఇస్తానని అనేక వాగ్దానాలు చేసి ఒక్క పథకాన్ని అమలు చేయలేదని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడంతో పాటు రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులు పెట్టారని పేర్కొన్నారు కాంగ్రెస్ పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని సన్నబియ్యం ఇస్తున్నామని మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాలు కల్పించామని ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని ఉద్యోగులకు ఒకటో తారీకున వేతనాలు అందిస్తున్నామని యువతకు అనేక ఉద్యోగాలు అందజేశామని ఇలా అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జైచాల నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని 2 నెలల కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని రోడ్లు నూతన ప్రభుత్వ భవనాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు బీసీసీ అధ్యక్షులుగా నందయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు నిరుద్యోగులకు మహిళలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని అంతేకాకుండా గతంలో మాజీ సీఎం కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని విమర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఒక రోజులోనే వారు దగ్గర ఎలా అయ్యారని కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి అనేక అవకాశాలు ఇచ్చిందని రాష్ట్రంలో ఏ నాయకునికి ఈయని గౌరవం మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ఇచ్చిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ నాయకులు గిరినాభూషణం బండ శంకర్ దామోదర్ రావు అనిత కొత్త మోహన్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దినేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అంతర్గాం తహశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ ట్రాప్!!

మొదటి పేజీ తరువాయి..

ఇదే కార్యాలయంలో గతంలో కూడా ఎంఆర్వో సహ పలువురు అధికారులు ఏసీబీకి చిక్కిన సంఘటనలు చోటుచేసుకోవడం స్థానికంగా ఆందోళనకు గురిచేస్తోంది. వరుసగా బయటపడుతున్న లంచాల వ్యవహారాలపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అవినీతికి అడ్డుకట్ట వేయాలంటే కఠిన చర్యలు తప్పవని వారు అభిప్రాయపడుతున్నారు.

# యువతకు వరం ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం

**నెలకు రూ.5,000 స్టైపెండ్‌తో శిక్షణ**

**రూ. 6,000 వన్‌టైమ్ గ్రాంట్**

**1825 ఏళ్ల లోపు వారు అర్హులు**

**జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సిద్ధార్థ వెల్లడి**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



దేశంలోని నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధిని అందించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సిద్ధార్థ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ పథకం అమలు చేయబడుతోందని ఆయన పేర్కొన్నారు.గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పథకం వివరాలను వెల్లడించారు. దేశంలోని అగ్రశ్రేణి కంపెనీలలో ప్రత్యక్షంగా పనిచేస్తూ, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునే సువర్ణావకాశం యువతకు లభిస్తుందన్నారు. దీనివల్ల భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందేందుకు వీలుంటుందని తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు శిక్షణా కాలంలో ప్రభుత్వం మరియు సంబంధిత కంపెనీల ద్వారా నెలకు సుమారు రూ.5,000 వరకు గౌరవ వేతనం (స్టైపెండ్) అందుతుందన్నారు. దీనితో పాటు, ఇంటర్న్‌షిప్‌లో చేరిన సమయంలో ప్రభుత్వం ఒకేసారి రూ.6,000 అదనపు గ్రాంట్‌ను కూడా అందిస్తుందన్నారు. అభ్యర్థులు 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలన్నారు.ఈ ఇంటర్న్‌షిప్ వ్యవధి 12 నెలల (ఒక ఏడాది) పాటు ఉంటుందన్నారు .ప్రస్తుతం పూర్తిస్థాయి ఉద్యోగాల్లో ఉన్నవారు లేదా ఆదాయపు పన్ను చెల్లించే కుటుంబాలకు చెందిన వారు ఈ పథకానికి అర్హులు కారన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ పమింటర్న్‌షిప్ . ఎంసీఏ.గౌవ్ .ఇన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జీఎం సూచించారు. సందేహాల నివృత్తి కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800116090 ను సంప్రదించవచ్చని లేదా ప్రకటనలో ఇచ్చిన క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి నేరుగా రిజిస్టర్ చేసుకోవచ్చని తెలిపారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ గొప్ప అవకాశాన్ని నిరుద్యోగ యువత వినియోగించుకొని, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సిద్ధార్థ పిలుపునిచ్చారు.

## టీజీసిహెచ్ఇ చైర్మన్‌ను కలిసిన సిపి జెఈటీ కన్వీనర్ రాజేందర్

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :



2026–27 విద్యా సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ పీజీ కోర్సులకు నిర్వహించనున్న సీపీగేట్ కన్వీనర్‌గా నియమితులైన విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆచార్యులు, విభాగాల డీన్, పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల, హైదరాబాద్‌లో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఆచార్య బాలకిష్టా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆచార్య బాలకిష్టారెడ్డి, ఆచార్య రాజేందర్‌ను అభినందించారు.

## గ్రామపంచాయతీల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

### మంత్రి సీతక్కను కలిసిన సర్పంచులు

బయ్యారం,ప్రభాత వార్త,ఏప్రిల్ 9



బయ్యారం మండలంలోని 29 పంచాయతీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు ఇచ్చి ఆదుకోవాలని బయ్యారం మండల గ్రామ పంచాయతీ సర్పంచులు గిరిజన శిశు సంక్షేమ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందించారు.మండలంలో గురువారం కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ఇంటికి రావడంతో సర్పంచులు మంత్రిని,ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్యను కలిసి గ్రామాల అభివృద్ధిలో భాగంగా బోర్వెల్,సిసి రోడ్లు,సోలార్ లైట్లు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి,సర్పంచ్ లు భూక్యా ప్రవీణ్ నాయక్,బానోత్ లింగా నాయక్,సరస్వతి రాందాసు నాయక్, వెంకన్న,వనిత,తిరుమల ప్రభాకర్ రెడ్డి,వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

## సముచిత స్థానం కల్పించాలంటూ వినతి

నెల్లికుదురు ఏప్రిల్ 9 ప్రభాతవార్త :

రాష్ట్రస్థాయి ఏదైనా కార్పొరేషన్ లో చైర్మన్ గా అవకాశం కల్పించి సముచిత స్థానం కల్పించాలని కోరుతూ స్థానిక మండల మాజీ జెడ్పిటిసి మాజీ ఉమ్మడి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ హెచ్ వెంకటేశ్వర్లు గురువారం సుమారు 200 మందితో జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయకులకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పార్టీలో పని చేస్తూ పార్టీకి విధేయుడుగా ఉన్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు తనకు రాష్ట్రస్థాయిలో ఏదైనా కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చేలా సిఫారసు చేయవలసిందిగా వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి, మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, సర్పంచ్ పులి వెంకన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్ది రాజేష్, ఓబీసీ నాయకులు ఆకుతోట సతీష్ రత్నపురం యాకయ్య, మోనేందర్, వెన్నం క్రాంతి, పూర్ణచందర్,వార్డు సభ్యులు హెచ్ కృష్ణయ్య, ఉపేందర్, బండి యాకయ్య, సమ్మయ్య, నరసయ్య, హెచ్ రవి, మల్లేష్, అశోక్ తదితరులు ఉన్నారు



# రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కల్పించాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కల్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రామకృష్ణారావు మాట్లాడుతూ ఈ నెల 13వ నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన బాధ్యత మనందరి మీద ఉందని రామకృష్ణారావు అన్నారు. ఈ నెల 13 నుంచి గ్రామీణ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించి, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, గ్రామాల్లో తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ఏమైనా ఉంటే గుర్తించి ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని రామకృష్ణారావు పేర్కొన్నారు. వారం రోజుల పాటు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగేలా విద్యార్థులచే ర్యాలీలు, మండల స్థాయి కార్యక్రమాలు, వాహన చోదకులకు కంటి పరీక్షలు, తదితర కార్యక్రమాలు నిర్వహించాలని రామకృష్ణారావు వివరించారు. అన్ని కార్యక్రమాలలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని రామకృష్ణారావు కోరారు. డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, డీసీపీ రాంరెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, మనోహర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో ఆర్టిజన్ కార్మికుల సమ్మె కొనసాగింపు

రెండో రోజు విజయవంతం..

స్టాండింగ్ ఆర్డర్ రద్దు, సమాన నిబంధనలు అమలు డిమాండ్

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ఆర్టిజన్ కార్మికులు విధులు బహిష్కరించి చేపట్టిన నిరవధిక సమ్మె రెండో రోజు విజయవంతంగా కొనసాగింది. తెలంగాణ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్ నిబంధనలు రద్దు చేసి, విద్యార్హత ఆధారంగా కన్వర్షన్ కల్పించాలని, ఒకే సంస్థలో సమాన నిబంధనలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మెలో పాల్గొన్నారు.టీవీఏఈ సంయుక్త కార్యాచరణ సమితి పిలుపుతో రామగుండం సర్కిల్ కార్యాలయం ఎదుట ఆర్టిజన్ కార్మికులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. రామగుండం డివిజన్, మంథని ఉప విభాగ పరిధిలోని కార్మికులు 100 శాతం సమ్మెలో పాల్గొన్నట్లు నాయకులు తెలిపారు. ప్రభుత్వం, యాజమాన్యం తమ సమస్యలపై చర్చలు జరిపి పరిష్కారం చూపే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఇప్పటి వరకు అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వం స్పందించలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం



చేశారు. గతంలో విలీనం చేస్తామని హామీ ఇచ్చి, బ్రిటిష్ కాలం నాటి నిబంధనలు అమలు చేయడం వల్ల తాము ఎటువంటి ప్రయోజనాలు పొందలేకపోతున్నామని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.సమ్మె దీక్ష శిబిరాన్ని పలువురు ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరికి తెగులు.. రైతుకు దిగులు..

పొట్టదశలో కాండం తొలుచు పురుగు, రైతులకు ఇబ్బంది

ప్రభాత వార్త కోనరావుపేట





ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంట చేతికి వచ్చే సమయానికి వాతావరణ సమతౌల్యంతో తెగుళ్లు సోకి దిగుబడిపై ప్రభావం చూపి రైతులను కోలుకోలేని విధంగా దెబ్బకొడుతోంది. కొనరావ ుపేట మండల వ్యాప్తంగా యాసంగి లో దాదాపు 18 వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. చెరువులు, బోర్ల కింద సాగు చేసిన రైతులు వరికి నీరు పె ట్టేందుకు నానా కష్టాలు పడుతున్నారు ఇదే స మయంలో వరి గొలక వేసి పొల్లు పోసుకునేదశలో ఉంది. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగా కాండం తొలుచు పురుగు ఆశించి వెన్నులు తాలుగా తెల్ల కంకులు ఏర్పడు తున్నాయి. అలాగే అగ్గి తెగులు, ఊష గొలక దశలో కంకినల్లి, మెడవిరుపు వ్యాధులు వ్యాపి స్తున్నాయి. దీంతో 40 శాతం దిగుబడి తగ్గి రైతు లు నష్టపోయే అవకాశం ఉంది. రక్షణ చర్యల్లో భాగంగా 4 నుంచి 5 సార్లు మందుల పిచికారి చేయాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పెట్టుబడి అధికం దిగుబడి తక్కువ కావడంతో రైతులు ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

### మందులు కొట్టినా తెగులు సోకుతుంది



**కస్తూరి మధుకర్ రెడ్డి రైతు కోనరావుపేట**

పది ఎకరాల వరి సాగు చేసిన ఇప్పటికీ రెండు, మూడు సార్లు మందులు పిచికార్ చేసినా చాలా వరకు పొలంలో ఎండిపోయిన గొలలు కనిపిస్తున్నాయి. దీంతో దిగుబడి తగ్గి పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేటట్లు లేదు.

### పంట కోత వచ్చే సమయంలో నష్టపోతున్నాం.

**ముడారి శ్రీనివాస్ రైతు కోనరావుపేట**

గతంలో కంటే వరి దిగుబడి తగ్గింది ఇప్పుడు కాండం తొలిచే పురుగుతో తీవ్ర నష్టం జరుగుతుంది గతంలో కంటే ఈసారి రసాయన మందులు ఎక్కువగా వాడమని పెట్టుబడి అధికంగా అయింది రైతుకు తీవ్ర నష్టం జరుగుతుంది ప్రభుత్వం ఆదుకోవాలి.

### ముందస్తుగా గుర్తిస్తే పంటను కాపాడుకోవచ్చు

**ఏఈఓ రమేష్**

రైతులు తమ వేసిన పంట పొలాల్లో ఎప్పటిక ప్పుడు జరుగుతున్న మార్పులను గమనించి ముం దస్తుగా తెగుల్ల నివారణ చర్యలను చేపట్టాలి. వాటికి తగిన రసాయన మందులు పిచికారి చేస్తే. తెగుళ్ల బారి నుంచి కాపాడుకోవచ్చు.

# నేరాలు-దారుణాలు



## మర్రిగడ్డలో ప్రమాదం యువకుడు మృతి

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం కొనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిన నల్ల సాయి కిరణ్ (23) అనే యువకుడు చందుర్తి నుండి మూడపల్లి వైపు పల్సర్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మర్రి గడ్డ గ్రామంలోని ఓ బోర్డు కు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మృతుడు మద్యం మత్తులో ఉన్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. సాయి రెడ్డి చందుర్తి టీ స్టాల్ లో గతంలో పనిచేశాడు, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జిల్లెల రమేష్ తెలిపారు.

## బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న యువకుడు

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలం భీమరపల్లి గ్రామస్తుడైన మిట్టపల్లి కళ్యాణ కుమార్ తండ్రి రాజయ్య (28 )ఆరు సంవత్సరాల క్రితం బీటెక్ పూర్తి చేసి ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటున్నాడు గత ఐదు సంవత్సరాల నుంచి మానసిక పరిస్థితి మంచిగా లేక ఒంటరిగా ఉంటూ కుమిలిపోతుండేవాడు జీవితంలో స్థిర పడలేదని ఎలాంటి జాబ్ రాలేదని తరచూ మనసికంగా బాధపడు తుండేవాడు కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు నిన్న రాత్రి 9 గంటల 30 నిమిషాల ప్రాంతంలో బయటికి వెళ్తానని తండ్రికి చెప్పి వెళ్లి తిరిగి రాకపోవడంతో తండ్రి చుట్టుపక్క ప్రాంతంలో వెతుకుతుండగా దగ్గరలోని వ్యవసాయ బావి వద్ద మృతుడి చెప్పులు మరియు సెల్ ఫోను కనబడినవి బావిలో మృతుడు నీటిలో మునిగి చనిపోయి చనిపోయినాడు మానసిక పరిస్థితి సరిగా లేకనే జీవితం పై విరక్తి చెంది బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి మిట్టపల్లి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పొత్కపల్లి దీకొండ రమేష్ తెలిపినారు.

# పేదల చెంతకే వైద్య సేవలు

పల్లె దావఖానా ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం

**బీర్‌పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఖిపల్లె దావఖానా ఆయుష్ ఆరోగ్య మందిర్ సిబ్బంది గ్రామంలో నిత్యం వైద్య శిబిరలను నిర్వహిస్తు తుంగూరు గ్రామ ప్రజలకు అద్భుతమైన వైద్య సేవలను అందిస్తున్నారు. వైద్యం కోసం పట్టణాలకు వెళ్లలేని నిరుపేదలకు, వృద్ధులకు ఈ వైద్యభిరాలు ఒక వరప్రసాదంగా మారుతున్నాయి.అంకితభావంతో సిబ్బంది సేవలు:పల్లె దావఖానా వైద్య సిబ్బంది ఎమ్ఎల్ హెచ్ పి , ఏఎన్ఎంలు ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారి ఆరోగ్య సమస్యలను ఓపికగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. కేవలం చికిత్స అందించడమే కాకుండా, కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అవగాహన కల్పించడంలో సిబ్బంది చూపిన చొరవను గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. ఈ వైద్య శిబిరానికి హాజరైన గ్రామ సర్పంచ్ ఆర్షకోట రాజగోపాల్ రావు గ్రామ ప్రజలు వైద్య సిబ్బంది అందిస్తున్న సేవల పట్ల హర్షం వ్యక్తం చేశారు. వైద్యం ఖరీదైన ఈ రోజుల్లో, రూపాయి ఖర్చు లేకుండా ఇంటి ముంగిటకే వచ్చి నాణ్యమైన వైద్యం అందిస్తున్న పల్లె దావఖానా సిబ్బంది సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా అంకితభావంతో పనిచేస్తున్న ఆయుష్ ఆరోగ్య మందిర్ బృందానికి గ్రామ సర్పంచ్,ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్లె దావకాన ఏం.ఎల్. హెచ్.పీ వైద్యులు సుష్మా , ఏ ఎన్ ఎం లు ఇందిరా, అరుణ ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

**విద్యుత్ శాఖ జగిత్యాల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.సుదర్శనం**



**కోరుట్ల, ప్రభాతవార్త :**

వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను జగిత్యాల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.సుదర్శనం ఆదేశించారు. విద్యుత్ శాఖ జగిత్యాల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.సుదర్శనం ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో విద్యుత్ ప్రజాబాట నిర్వహించారు. వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ నియంత్రికలకు అమర్చిన స్మార్ట్ మీటర్ల తనిఖీ చేసి పని తీరు పర్యవేక్షించారు. ఈ స్మార్ట్ మీటర్లు నిరంతర విద్యుత్ సరఫరా కు దోహద పడతాయన్నారు. కోరుట్ల పట్టణంలో 160 కేవీఏ, ఆపై సామర్థ్యం గల నియంత్రికలకు ముందుగా అమర్చుతు న్నట్లుగా తెలిపారు. త్వరలో పనిని పూర్తి చేయించి విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తేందుకు కృషి చేస్తామని అన్నారు. విద్యుత్ సిబ్బంది కి విద్యుత్ లైన్లో పనిచేసేప్పుడు తగిన జాగ్రత్తలు, అవసరమైన రక్షణ పరికలను తీసుకొని విద్యుత్ ఆక్సిడెంట్లను నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఇ మధుసూదన్ , జగిత్యాల డిఇ టెక్నికల్ గంగారాం, కోరుట్ల ఏడిఇ భూమేశ్వర్, కోరుట్ల ఏ ఇ శ్యామ్ , ఏ ఇ టెక్నికల్ జగిత్యాల, కోరుట్ల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## విష కీటకం కాటుతో వ్యవసాయ కూలి మృతి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని భీముని దుబ్బ ప్రాంతానికి చెందిన మోరం లక్ష్మి (45) అనే వ్యవసాకూలీ విష కీటకం కాటుతో మృతి చెందినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణ శివారులోని కల్లూర్ రోడ్డులో వ్యవసాయ పనులకు గురువారం వ్యవసాయ పనులకు వెళ్ళింది. పని చేస్తున్న సమయంలో చేతికి విష కీటకం కాటు వేయ్యడంతో లక్ష్మి అపస్మారక స్థితిలోకి వెళ్లి పడిపోయింది. గమనించినా తోటి కూలీలు ఆమెను చికిత్స కోసం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లక్ష్మిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.. లక్ష్మి భర్త రాజిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గాజులపల్లి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అన్నప్రాసన

**మంథని రూరల్ ప్రభాతవార్త**



:గాజులపల్లి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు గురువారం అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కొరెంగుల సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, అంగన్వాడీ సూపర్వైజర్, సెక్రటరీ, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు. చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించి, వారి ఆరోగ్యం, పోషకాహారంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, తల్లిదండ్రులు పాల్గొని చిన్నారులకు ఆశీస్సులు అందించారు.

## ఉచిత వైద్య శిబిరం

**జూలపల్లి, ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం చీమలపేట గ్రామపంచాయతీలో ,జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఎన్ సి డి ఔట్ రీచ్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్ రెడ్డి పర్యవేక్షణలో గ్రామస్తులకు రక్త పీడన, మధుమేహ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లంక స్వామి, గ్రామ పాలకవర్గం సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ పి వి వాక్సిన్ ,14 సంవత్సరాలు నిండిన కిశోర బాలికలకు టీకాలు వేయడం జరిగింది. ఇక్కడ మండల వైద్యాధికారి తో పాటు తహసీల్దార్ సిరిపురం గిరి పాల్గొన్నారు. 2011, 2012 సంవత్సరంలో జన్మించి, 14 సంవత్సరాలు నిండిన కిశోర బాలికలు ఆధార్ కార్డ్ తో ఆరోగ్య కేంద్రంకి వచ్చి పేరెంట్స్ కాన్సెంట్ తో టీకా తీసుకోవాల్సి ఉంటుంది. ఈ టీకా తీసుకోవడం వల్ల గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ (సెర్వికల్ కాన్సర్) రాకుండా రక్షణ కలుగుతుంది.



# ప్రజా ప్రభుత్వంలో రైతుల ప్రయోజనాలకు పెద్ద పీట

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



ప్రజా ప్రభుత్వంలో రైతుల ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. గురువారం!!!ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మేడిపల్లి మండల కేంద్రంలో పర్యటించారు.. మండల కేంద్రంలో మార్కెట్ సౌజన్యంతో!!!ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రైతులను రాజుగా చేయాలని సంకల్పంతో ముందుకు పోతున్నారు.!!!ప్రజా ప్రభుత్వంలో సుమారు 1 లక్ష కోట్ల రూపాయలు రైతుల కోసం ఖర్చు చేయడం జరిగిందన్నారు...దేశంలో ఎక్కడ లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఏక కాలంలో రైతు రుణమాఫీ చేసినట్లు తెలిపారు.. రైతులకు వారు పండించిన పంటలకు మద్దతు ధర కల్పిస్తున్నామన్నారు.. ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలు నేడు నిర్విరామంగా కొనసాగుతుందని, మొక్కజొన్న రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం మొక్కజొన్న కు క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర కల్పిస్తున్నామన్నారు..కుడి ఎడమ కాలువల నిర్మాణానికి భూసేకరణ పూర్తి అయ్యింది అని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని, ఇప్పటికే నష్ట పరిహారం చెల్లించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలికోట సూరమ్మ ప్రాజెక్టు పై ప్రత్యేక దృష్టి సాధించారని, ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. ప్రతి 11 రోజులకు సమావేశం ఏర్పాటు చేసి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామని, ఉమ్మడి మేడిపల్లి ప్రజలు రైతులు ప్రాజెక్ట్ సందర్శన చేయాలని సూచించారు..దేశంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలిచిందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కోటి!!15!!లక్షల మంది రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు త్వరలో!!5!!లక్షల జీవిత బీమా కల్పించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, కళాశాల చైర్మన్ మార్గం నర్సారెడ్డి, కళాశాల కమిటీ సభ్యులు చేపూరి నాగరాజు, వెలమ నవీన్ రెడ్డి, శంకర్, సర్పంచ్ గయ్య అంజన్న, ఉప సర్పంచ్ గడ్డం జలంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, బద్దం రాజేందర్ రెడ్డి, ఉరుమడ్ల నర్సయ్య ఎడమల రాజేందర్ రెడ్డి, డీఏఈఓ నారాయణ, ప్రిన్సిపల్ రమేష్ బాబు ఆర్ఐ ప్రవీణ్, జీపీఓ మనష తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను అందజేత

**కథలాపూర్ ప్రభాతవార్త**



గత కొన్ని రోజుల క్రితం తమ యొక్క మొబైల్ ఫోన్ లు పోగొట్టుకున్న గాంధారి శ్రీనివాస్ సిరికొండ. దుంపేట లక్ష్మీ పెగ్గెర్ల చెందినవారు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా. రికవరీ చేసిన ఆ సెల్ ఫోన్ లను గురువారం వారికి అప్పగించినట్లు ఎస్సై రవి కిరణ్ తెలిపారు. సెల్ ఫోన్ లను పోగొట్టుకున్న వారు చేసిన ఫిర్యాదును సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు నమోదు చేశామని. ఆ సెల్ ఫోన్ లు రికవరీ కాగా, వాటిని యజమానులకు అందజేసినట్లు ఎస్సై రవి కిరణ్ తెలిపారు . ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కథలాపూర్ మండల పరిధిలోని ఎవరిదైనా మొబైల్ పోగొట్టుకొన్న ఎడల సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు నమోదు చేసిన లేదా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసిన అట్టి సెల్ ఫోను తిరిగి అప్పగించబడును అని తెలిపారు

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా వోడ్నాల రామారావు ఎంపిక

**కోరుట్ల, ప్రభాతవార్త :**



హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో సోమవారం నిర్వహించిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అవగాహన సదస్సులో జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా వోడ్నాల రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా స్థాయిలో గట్ల ప్రకాష్ ప్రధాన కార్యదర్శిగా, బద్రి సుజన్ కుమార్ను కన్వీనర్గా, చిప్ప నిరంజన్ను వర్కింగ్ ప్రెసిడెంట్గా, దీకొండ అజయ్ కుమార్ను జాయింట్ సెక్రటరీగా, గోట్టె రమేష్ను వైస్ ప్రెసిడెంట్గా నియమించారు. కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడిగా ఆనంద్ రాజు, ప్రధాన కార్యదర్శిగా బాలే అజయ్ ను, అధికార ప్రతినిధిగా కైలాస సాయి కృష్ణను, ఇన్చార్జిగా గట్ల కిరణ్ కుమార్ను, కోరుట్ల మండల అధ్యక్షుడిగా జగ్గి వినయ్ కుమార్ను ఎంపిక చేశారు. నూతనంగా నియమితులైన సభ్యులకు వినతి పత్రాలు, ఐడీ కార్డులు అందజేయడంతో పాటు సమాచార హక్కు చట్టంపై అవగాహన పుస్తకాలను బహూకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వోడ్నాల రామారావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికి కమిటీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం పొందడంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి తమ సభ్యులను సంప్రదించాలని సూచించారు. ప్రజలు తమ ప్రాంతాల్లో నియమితులైన ప్రతినిధులను సంప్రదించి ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పట్టణంలోని బస్టాండ్ రోడ్ల గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి ముగిసి వారం గడుస్తున్న సందర్భంగా తిరుగవారం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు చేపట్టారు ఈ వేడుకల్లో మహిళా భక్తులతో పాటు హనుమాన్ దీక్ష పరులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్చుకున్నారు. అనంతరం పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఈ.ఓ యం. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పి. నర్సయ్య, పూజారి ఉద్దంటి శ్రీకాంత్, మాజీ కమిటీ సభ్యులు గుంటుక జ్ఞానేశ్వర్, గాండ్లోజి రాజయ్య, అన్నం హరీష్, మనోజ్, దీక్షా స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:



సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఎ. భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్ లతో కలిసి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఎల్.పి.జి. సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు, పైప్‌లైన్ సహజ వాయువు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని, అనుమతుల ప్రక్రియను సరళీకరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులకు సంబంధించిన అనుమతులను 24 గంటలలో మంజూరు చేసే విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని, ఆలస్యం అయితే 'డీమ్డ్ పర్మిషన్ గా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు సంబంధించిన రెంటల్/లీజ్ ఛార్జీలను తాత్కాలికంగా మాఫీ చేయడం జరిగిందని, పనుల వేగవంతానికి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలకు 24 గంటల పని సమయం, శబ్ద కాలుష్యం నిబంధనలను పాటించేలా అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పి.ఎన్.జి., ఎల్.పి.జి. మధ్య సమన్వయాన్ని పౌరసరఫరాల శాఖ సమర్థవంతంగా నిర్వహించాలని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు నిరంతర ఇంధన సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలు, మూత్రశాలలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. పాఠశాలలో ఏమైనా మరమ్మతులు ఉన్నట్లయితే వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, వేసవి అయినందున ఆరోగ్యం దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ నిరుద్యోగ యువత పాడి గేదెల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కార్యనిర్వహక సంచాలకులు జి. శ్రావణ్ కుమార్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఎస్సీ నిరుద్యోగ యువత పాడి గేదెల పెంపకం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్ కార్యనిర్వహక సంచాలకులు జి. శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం పెద్దపల్లిలో జి. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ 202526 వార్షిక ప్రణాళికలో భాగంగా జిల్లాలో అమలు చేస్తున్న 2 పాడి గేదెల పథకం దరఖాస్తు గడువును ఏప్రిల్ 16 వరకు పొడిగించినట్లు వెల్లడించారు. జిల్లాలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు ఈ అవకాశాన్ని వాడుకోవాలని, ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తు కాపీలను మున్సిపల్ లేదా మండల పరిషత్ కార్యాలయాల్లో అందజేయాలని సూచించారు. అభ్యర్థులు దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు, మీసేవ నుండి పొందిన కుల మరియు ఆదాయ ధృవీకరణ పత్రాలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను జత చేయాలని జి. శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ పథకానికి అర్హత పొందాలంటే అభ్యర్థికి కనీసం 10 గుంటల భూమి ఉండాలని నియమం ఉందని తెలిపారు. అర్హులైన వారు ఏప్రిల్ 16 లోపు హెచ్‌టిటిపిఎస్://టీజీఓబీఎంఎంఎస్.సీజీజీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్ లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు పూర్తి చేయాలని జి. శ్రావణ్ కుమార్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

# ఎరుకల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించడం బాధాకరం

తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు

కెమసారం తిరుపతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:




ఎరుకల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించడం బాధాకరమని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి అన్నారు. గురువారం పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో కెమసారం తిరుపతి మాట్లాడారు. రాష్ట్రంలో 8 లక్షల జనాభా ఉన్న ఎరుకల కులస్తులకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అవకాశాలు కల్పించాలని కోరారు. ఎరుకల కులస్తులకు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలుగా అవకాశాలు దక్కకపోవడం ఆవేదన కలిగిస్తోందని కెమసారం తిరుపతి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పందులు పెంచుకోవడానికి షెడ్లు నిర్మించుకున్న వారిపై అగ్రవర్ణాల దాడులను అరికట్టాలని, ప్రతి కుటుంబానికి 5 ఎకరాల భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని, తట్టల అల్లకము, నాంచారమ్మ సోది, నాంచారమ్మ జాతర, ఏకలవ్య జయంతి వంటి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కెమసారం తిరుపతి కోరారు. బల్దియాల్లో పందులను చంపడం వల్ల ఉపాధి దెబ్బతింటోందని, పందుల యజమానులకు మున్సిపాలిటీల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని సూచించారు. 100 శాతం సబ్సిడీతో పందుల ఫామ్స్ ఏర్పాటు చేయాలని, మున్సిపల్ షట్టర్లలో పంది మాంసం విక్రయానికి 10 షట్టర్లు కేటాయించాలని, బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రతి కుటుంబానికి 10 లక్షల రుణం ఇచ్చి ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని కెమసారం తిరుపతి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్, తిరుపులు సంపత్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రేవెళ్ళి తిరుపతి, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఉండ్రాళ్ల ఎల్లయ్య, సార్ల తిరుపతి, లోకిని శారద, కర్ర రామమల్లమ్మ, మానుపాటి కనుకమ్మ, బిజిలి శ్రీనివాస్, అంజి, మానుపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చిన్న రైతులకు ప్రాధాన్యతనిస్తూ ధాన్యం కొనుగోలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలులో చిన్న రైతులకు ప్రాధాన్యతనిస్తూ, ఎటువంటి వివక్ష లేకుండా ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను కోరారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి రబీ ధాన్యం కొనుగోలుపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడమే లక్ష ్యమని, మే నెలాఖరు వరకు కొనుగోళ్లు పూర్తి కావాలని తెలిపారు. తేమ శాతం వచ్చిన 24 గంటల్లోనే కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు పంపాలని, అనధికార మిల్లర్లకు ధాన్యం పంపిస్తే ఊరుకోమని కోయ శ్రీ హర్ష హెచ్చరించారు. వర్షాల వల్ల ధాన్యం తడవకుండా ప్రతి కేంద్రంలో టార్పాలిన్ కవర్లు, హమాలి కార్మికులను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. రామగిరిలో గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకుని చిన్న రైతుల ధాన్యం ముందుగా కొనుగోలు చేయాలని కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. నాణ్యమైన ధాన్యం కేంద్రాల్లో నిల్వ ఉండకుండా చూడాలని, గన్ని సంచుల సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్‌లలో 24 గంటల్లోనే ఆన్‌లైన్ నమోదు పూర్తి చేయాలని కోయ శ్రీ హర్ష ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగా శిబిరం

జిల్లా ఆసుపత్రిలో మెగా వైద్య శిబిరం

ఆయుష్ శాఖ జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ అరుణ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నేడు శుక్రవారం యోగా శిబిరం, మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు పేర్కొన్నారు. హోమియోపతి వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమాన్ జయంతిని పురస్కరించుకొని ఉదయం 6:30 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగా శిబిరం నిర్వహిస్తామని, ఇందులో జిల్లా అధికారులు పాల్గొంటారని డాక్టర్ అరుణ వివరించారు. అనంతరం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ఆయుర్వేద, హోమియో, యునాని విభాగాల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో కీళ్ల నొప్పులు, నడుము నొప్పులు, కీళ్ల వాతం, ఆస్తమా, దగ్గు, దమ్ము వంటి దీర్ఘకాలిక జబ్బులకు నిపుణులైన వైద్యులతో ఉచిత పరీక్షలు చేయించి మందులు అందజేస్తామని డాక్టర్ అరుణ వెల్లడించారు. పెద్దపల్లి పట్టణ ప్రజలతో పాటు సమీప గ్రామాల వారు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ యోగా మరియు వైద్య శిబిరాలను ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని డాక్టర్ అరుణ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా 56వ విద్యార్థి సంఘ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** ఖనిలో 56వ విద్యార్థి సంఘ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచనలు, రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకట స్వామి మార్గదర్శకత్వంలో పెద్దపల్లి జిల్లా నాయకులు బైరిమల్లా దుర్గాప్రసాద్, మేంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో రీగల్ షూ మార్ట్ వద్ద జెండా ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి పూర్వ సీనియర్ నాయకుడు కాల్వ లింగస్వామి ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాలనే సంకల్పంతో 1971 ఏప్రిల్ 9న విద్యార్థి సంఘం ఆవిర్భవించిందన్నారు. విద్యా రంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని, విద్యార్థుల సంక్షేమం కోసం



పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. గురుకుల విద్యార్థులకు సౌకర్యాల పెంపు, మధ్యాహ్న భోజనంలో మెరుగులు, ఉచిత విద్యుత్, పెండింగ్ వేతనాల విడుదల, విద్యాసంస్థలకు నిధుల కేటాయింపు వంటి చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తిపారపు శ్రీనివాస్, సీనియర్ నాయకులు యాకుబ్, ముస్తఫా, గట్ల రమేష్, ధూళికట్ట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ఎస్ యుఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వేడుకల్లో మెట్ పల్లి ప్రాంత ఎన్ఎస్ యూఐ నేత దుర్గారాజ్

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:





ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో ఎన్ఎస్‌యూఐ 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మెట్ పల్లి పట్టణానికి చెందిన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు కోట దుర్గరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్ఎస్‌యూఐ విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కాపాడడం, సమాజ మార్పు కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. విద్యార్థులను ఐక్యం చేసి నాయకత్వ లక్షణాలను పెంపొందించడం ఎన్ఎస్‌యూఐ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలుగా ఉన్న వారు అనేక రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులుగా ఎదిగిన చరిత్ర ఉందన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు గుప్పించిన ఆయన, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఆలస్యంగా ఇవ్వడం, రాజీవ్ గాంధీ ఫెలోషిప్ వంటి పథకాలను నిలిపివేయడం వల్ల పేద విద్యార్థులు నష్టపోతున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో కుల వివక్ష పెరుగుతోందని, దళిత, ఆదివాసి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే విద్యా రంగంలో కాషాయకరణ జరుగుతోందని, డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం వంటి అంశాలను తొలగించడం, స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ చరిత్రను తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో అర్హతలు లేకున్నా నియామకాలు జరుగుతున్నాయని, విద్యా సంస్థల స్వయం ప్రతిపత్తి తగ్గించబడుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో విద్యా రంగాన్ని కాపాడేందుకు విద్యార్థులు ముందుకు వచ్చి పోరాటాలకు సిద్ధపడాలని ఎన్ఎస్‌యూఐ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యుఐ రాష్ట్ర నాయకులు కోట దుర్గరాజు, ఎన్ ఎస్ యు ఐ నేషనల్ లీగల్ సెల్ కన్వీనర్ ఎండీ అక్బర్, నాయకులు వికాస్, శ్రీధర్, హరగోపాల్, సుధీర్, శ్రీకాంత్, నవీన్, హరి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు సిపిఐ పార్టీ

మల్లాపూర్, ప్రభాతవార్త:



దేశంలోని, రాష్ట్రంలోని ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడపగడపకు సిపిఐ కార్య క్రమాలతో ముందుకు వెళ్తున్నాం అని సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం అన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలో గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ ఇంటింటికి సిపిఐ సామూహిక నిధి సేకరణ కార్యక్రమం కరపత్రములను పంచుతూ, సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల ఒకటి నుండి పది వరకు జరిగే సిపిఐ కార్యక్రమం ప్రజలతో కలిసి వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వాలపై పోరాటం చేస్తామన్నారు. అమెరికా ఇరాన్ పై యుద్ధం కారణంగా పెంచిన గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలను కేంద్ర ప్రభుత్వం తగ్గించాలన్నారు. అలాగే గత అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని, చేయూత పథకం కింద అర్హులైన వారందరికీ ఆసరా పెన్షన్లు పెంచి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నేతలు ఎన్నం రాధా, సిపిఐ కోరుట్ల నాయకురాలు చౌల దేవిక, సిపిఐ మల్లాపూర్ మండల నాయకులు గూడెల్లి రాజన్న, అందే వంశీకృష్ణ, సిపిఐ సీనియర్ నాయకులు బండి భూమన్న, బీడీకార్మికులు, హమాలీ కార్మికులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా గడి మైసమ్మ పండుగ

-పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నర్సింగ్ రావు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కార్మికులు గడి మైసమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. గడి మైసమ్మ అమ్మవారికి బోనాలతో ప్రత్యేక ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు హాజరయ్యారు. మున్సిపల్ కార్మికులు బోనాలతో మున్సిపల్ కార్యాలయం నుండి గడి మైసమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. అనంతరం చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం పారిశుద్ధ కార్మికులు అమ్మవారికి బోనాలతో నైవేద్యం సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతుందని తెలిపారు. అమ్మవారి కృపతో పట్టణం అంతా శాంతి, సౌభాగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, బత్తుల నరేష్, కాజా అజీముద్దీన్, నాయకులు ముకీం, మేనేజర్ వెంకటలక్ష్మి, ఆర్ఓ అజ్మతుల్ల బేగ్, సానిటేషన్ ఇన్స్పెక్టర్ రాజ్‌కుమార్, వెంకటేష్, సోమిడి శివ, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, అధికారులు, పారిశుద్ధ కార్మికులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్లాపూర్, ప్రభాతవార్త:

మల్లాపూర్ మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. మొక్కజొన్న కేంద్రాల ఏర్పాటుకు రైతులు గత కొన్ని రోజులుగా ధర్నాలు రాస్తారోకాలు నిర్వహించిన ప్రభుత్వానికి ఏమాత్రం రైతుల గురించి అవగాహన లేదని రైతులను అర్థం చేసుకోని ప్రభుత్వం ఉండి ఏంటని వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి స్థానిక అధికారులు రాకపోవడం పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.



# మెట్‌పల్లి వార్త

# మెట్‌పల్లి రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాప్ కల్పించాలని ఎంపీకి వినతి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



మెట్ పల్లి పట్టణ అభివృద్ధి, వివిధ పుణ్యక్షేత్రాలకు వెళ్లే ప్రజల రవాణా సౌకర్యాల దృష్ట్యా మెట్ పల్లి రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల కల్పించాలని మెట్ పల్లి నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ ఆధ్వర్యంలో మెట్టుపల్లికి విచ్చేసిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను మెట్ పల్లి నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ సభ్యులు కలిసి గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పునరుద్ధరణ కమిటీ అధ్యక్షులు తోకల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రధానంగా రైలు నంబర్ 07190 (నాందేడ్ – ధర్మవరం) మరియు రైలు నంబర్ 07015 (నాందేడ్ – తిరుచానూరు) ఎక్స్‌ప్రెస్ రైళ్లకు మెట్ పల్లి రైల్వే స్టేషన్‌లో స్టాప్ కల్పించాలని ఎంపీ అరవిందును కోరినట్లు తెలిపారు. ఈ రైళ్లకు స్టాప్ కల్పిస్తే తిరుపతికి వెళ్లే మెట్ పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలతో పాటు నిర్మల్ జిల్లా ఖానాపూర్, నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి, మోర్తాడ్ మండలాల ప్రజలకు రైలు ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని కమిటీ సభ్యులు అరవింద్ కు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ నాయకులు నాంపల్లి గట్టయ్య, సుంకె అశోక్, అంబాల జగన్, రాజేందర్ రెడ్డి, రాజ్‌పాల్, విక్రమ్, రమేష్, సదాశివ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి లో నిజామాబాద్ ఎంపీ అరవింద్ పర్యటన

బిజెపిలో చేరిన పూదారి నిశాంత్ కార్తికేయ

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలోని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా ఇటీవల నియమితులైన మాజీ జెడ్పీటీసీ పూదరి అరుణ నివాసానికి గురువారం విచ్చేసిన ఎంపీ అర్వింద్ ధర్మపురి మర్యాదపూర్వకంగా కలిశారు .అనంతరం ఎబివిపి అమరవీరుడు షాహిద్ మధుసూదన్ గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ నాయకులు పూదరి నిషాంత్ కార్తికేయను బిజెపిలోకి కండువా కప్పి ఆహ్వానించారు. పూజారి అరుణ నివాసంలోనే భోజనం చేసి కోరుట్ల కు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూదరి అరుణ, వై అనూప్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెపల్లి శ్రీనివాస్, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు బొడ్ల రమేష్, కస్తూరి లక్ష్మీనారాయణ, కొమ్ముల రాజ్‌పాల్ రెడ్డి, గోపిడి శ్రీనివాస్ రెడ్డి, బాయి లింగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుగ్గిల్ల తుకారాం గౌడ్, ఎర్ర లక్ష్మీ, సీనియర్ నాయకులు బద్దం గంగాధర్ రెడ్డి, దొనికెల నవీన్, శంకర్ గౌడ్, పుప్పాల శ్రీనివాస్, లింగేశ్వర్, వేణు, నగేష్, కిషోర్ రెడ్డి, అరిసె మురళి, అరిగిన రాకేష్ మున్సిపల్ కౌన్సిలర్లు ఎబివిపి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లెల్ల ప్రైవేట్ పాఠశాలలో దారుణం

. విద్యార్థిని విచక్షణారహితంగా కొట్టిన ఉపాధ్యాయురాలు.. వాతలు వచ్చేలా కొట్టిన ఉపాధ్యాయురాలు, పాఠశాల యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్.. ఏరియా ఆసుపత్రిలో పాపకు చికిత్సను అందిస్తున్న వైద్యులు

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం జిల్లెల గ్రామంలోని క్రాసింగ్ లో ఉన్న విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో దారుణ ఘటన చోటుచేసుకుంది.రెండవ తరగతి చదువుతున్న సోఫియా అనే విద్యార్థినిని ఇష్టం వచ్చినట్లు ఓ ఉపాధ్యాయురాలు చితకబాదింది. విద్యార్థి శరీరంపై వాతలు వచ్చేలా కట్టెతో విచక్షణారహితంగా కీచక ఉపాధ్యాయురాలు దాడికి పాల్పడింది.హోంవర్క్ నీటుగా చేయలేదు అనే చిన్న కారణంతో విద్యార్థి సోఫియా ను ఉపాధ్యాయురాలు తీవ్రంగా కొట్టినట్లు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ మధ్యకాలంలో పాఠశాలల్లో ఉపాధ్యాయుల చేతిలో విద్యార్థులు ముఖ్యంగా బాలికలు శారీరక దాడులకు అక్కడక్కడ గురవుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్న ఉపాధ్యాయులు తీరు మార్చుకోకపోగా మళ్లీ,మళ్లీ దాడి ఘటనలు పునరావృతం అవ్వడం చాలా బాధాకరమని స్థానికులు పేర్కొంటు న్నారు.విద్యార్థి సోఫియాను తల్లిదండ్రులు సిరిసిల్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్యులు పరీక్షించి ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకొని చికిత్స అందిస్తు న్నారు.అదేవిధంగా పాఠశాల నిర్వాహకులు ఫీజుల విషయంలో కూడా విద్యార్థులను ఇబ్బంది పెడుతూ బయట ఎండలో నిలబెడుతున్నారనే ఆరోపణలు తల్లిదండ్రుల నుండి వెలువెత్తుతున్నాయి.విద్యాశాఖ అధికారులు పూర్తిస్థాయి విచారణ చేసి పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయురాలి పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు,విద్యార్థి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటన పై విద్యార్థి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు..



## సదా బై నామాకు శాశ్వత పరిష్కారం

ముస్తాబాద్ ప్రభాత వార్త:



సదా బై నామాలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ముస్తాబాద్ మండల తహశీల్దార్ రామచంద్రం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సదా బై నామా లో 2020వ సంవత్సరములో దరఖాస్తు చేసుకున్న వారికి,గతములో చేసుకున్న వారికి పాత నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన వ్యక్తి కబ్జా లో వుండి భూమిని సాగు చేస్తూవుండాలి.పట్టాదారు వాగ్మూలం ప్రకారం విచారణ చేపడుతామని,మండల వ్యాప్తంగా సదా బై నామా లో వచ్చిన1680 నోటీసులను ఈ నెల 16 తేది నుండి విచారణ చేపడుతామని అన్నారు. అక్రమంగా ఆక్రమించుకున్న వ్యక్తి కబ్జా లో వుండి,విచార ణ అనంతరం అనర్హులైన వ్యక్తి,అర్హులైన వ్యక్తికి భూమివిలువ లో 7 శాతం డబ్బులను ఇవ్వాలి.లేని యెడలవారిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్ట పరమైనచర్యలు తీసుకొని రిమాండ్ కు తరలిస్తామని,అన్నారు.

## వాసవి షాపింగ్ మాల్ కు షాకింగ్ వారం లో ఖాళీ చేయాలని నోటీసులు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



సిరిసిల్ల పట్టణంలోని నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న వాసవి షాపింగ్ మాల్ కు అధికారులు షాక్ ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న షాపింగ్ మాల్ పై అంతస్తు వెళ్లకుండా సీజ్ చేసిన టాస్క్ ఫోర్స్ అధికారులు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని గాంధీ చౌక్ సమీపంలో వాసవి షాపింగ్ మాల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని ఆర్డిఓ వెంకటేశ్వర్లు నోటీసులు జారీ చేసి సీజ్ చేశారు. ఇంటి నిర్మాణం పర్మిషన్ తీసుకొని నిబంధన విరుద్ధంగా షాపింగ్ మాల్ నిర్వహిస్తున్నారని, జి ప్లస్ త్రీ పర్మిషన్ తీసుకొని జి ప్లస్ ఫోర్ నిర్మించినందున సీజ్ చేయడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వస్త్ర వ్యాపారం నిర్వహిస్తున్నారని అధికారులకు అందిన ఫిర్యాదు మేరకు నోటీసులు జారీ చేసిన నిర్వాహకులు నిర్లక్ష్యం చేయడంతో టాస్క్ టీం అధికారులు ఆర్డిఓ వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి నాగేంద్ర చారి కలిసి పై అంతస్తు వెళ్ళకుండా సీజ్ చేశారు. వారం రోజుల్లో ఖాళీ చేయాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వాసవి షాపింగ్ మాల్ సీజ్ చేయడం పట్టణంలో చర్చని అంశంగా మారింది

## భార్యపై భర్త హత్యాయత్నం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని రేపాక గ్రామానికి చెందిన యాస రాజయ్య తన భార్య సునీతపై హత్య యత్నానికి పాల్పడినట్లు రూరల్ సి ఐ నాగేశ్వర్ రావు గురువారం తెలిపారు.భార్య కళ్ళల్లోకారంపొడి చల్లి ఇనుప రాడుతో దాడి చేసి హత్య ప్రయత్నం చేయడముతో యాస రాజయ్యను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కి తరలించినట్లు పేర్కొన్నారు.దాదావు 26 సంవత్సరాల క్రితం పెళ్లి జరుగగా వీరికి ఒక 21 సంవత్సరాల కూతురు ఉంది.

## టేకు మంచాలు అందజేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని ముస్కానిపేట గ్రామంలోపేద కుటుంబానికి చెందిన సిరవేణి నర్సయ్య యాదవ్ దేవవ్వ పుత్రిక అఖిల పరమేశ్వర యాదవ్ వివాహానికి బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి గురువారం టేకు మంచాలు అందించారు.దాదాపు 10 వేల రూపాయల విలువ చేసే వస్తువులను అందించారు.ఈ కార్యక్రమంలోనాయకులు బద్దం రమణ రెడ్డి,సింగిరెడ్డి రాజు రెడ్డి,ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి,సిరవేని అంజయ్య,బొంగోని ప్రశాంత్ గౌడ్,గుడెల్లి హరీష్,అజయ్,సావనపెల్లి శంకర్,పుణ్ణం కనుకయ్య,మచ్చ కుమార్,మచ్చ బాబు,మహేష్ ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం నరసింహులపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరెళ్ల నరసింగం గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు రెడ్డిమల్ల నరసయ్య చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు టోనీ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్,ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్,బీసీ సెల్ అధ్యక్షుడు కావేటి మల్లేశం,ఉప సర్పంచ్ వేల్పుల శరత్,నాయకులు జనార్ధన్ రెడ్డి,లింగా రెడ్డి,ధ్యాగ ఎల్లయ్య,సోమిరెడ్డి శ్రీనివాస్,చిట్యాల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు...

## నూతన 33/కేవీ సబ్‌స్టేషన్ కు స్థల పరిశీలన.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరచడంలో భాగంగా తంగళ్ళపల్లి మండల పరిధిలో పాపయ్యపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న నూతన 33/11 కేవీ సబ్‌స్టేషన్ కు ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ అశోక్ స్థలాన్ని పరిశీలన చేశారు. పరిశీలించారు.ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ అశోక్ మాట్లాడుతూ సిరిసిల్ల ప్రాంతంలో వేగంగా పెరుగుతున్న విద్యుత్ లోడ్‌ను దృష్టిలో ఉంచుకుని, వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు అత్యంత అవసరమని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో లోడ్ పెరుగుదల కారణంగా ఏర్పడుతున్న లో వోల్టేజ్ సమస్యలను తగ్గించడంలో ఈ నూతన సబ్‌స్టేషన్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.అదేవిధంగా ఈ సబ్‌స్టేషన్ ఏర్పాటుతో పాపయ్యపల్లి సహా పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా మరింత మెరుగైన విద్యుత్ సరఫరా అందించబడుతుందని,ట్రాన్స్‌మిషన్,డిస్ట్రిబ్యూషన్ నష్టాలు తగ్గి వ్యవస్థ సామర్థ్యం పెరుగుతుందని ఆయన వివరించారు.వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తు డిమాండ్‌ను కూడా దృష్టిలో ఉంచుకుని ఈ సబ్ స్టేషన్ రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. సిరిసిల్ల ప్రాంతంలో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి ఎన్పీడీసీఎల్ ముందుటుందని,ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్స్) శ్రీ బి. బిక్షపతి,డివిజనల్ ఇంజనీర్ సిరిసిల్ల అంజయ్య, ఏ.డి ఈ గోపినాథ్,అసిస్టెంట్ ఇంజనీర్ మధుకర్, సర్పంచ్ పరశురాములు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో గురువారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేళాలో 50 మంది విద్యార్థులు ఇంటర్వ్యూల కు హాజరు కాగా, 15 మంది విద్యార్థులు వివిధ కంపెనీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ విజయలక్ష్మి తెలిపారు. ఫైనల్ ఇయర్ పూర్తి కావస్తున్న విద్యార్థులకు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో క్యూస్ కార్ప్, అపోలో హాస్పిటల్, ముత్తూట్ ఫైనాన్స్, టీం లీజ్ తదితర కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. మ్యాజిక్ బస్ ప్రతినిధులు రమేష్, నరేష్ లు ఇంటర్వ్యూలు చేపట్టారు. ఎన్నికైన 15 మంది విద్యార్థులకు స్థానిక సర్పంచ్ మల్లుగారి పద్మ, ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి చేతుల మీదుగా ఎంపిక పత్రాలు అంద చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రవణ్ కుమార్, ప్రభాకర్, ఆంజనేయులు, పాక ధర్మపురి, వాణి, ఆదివిష్ణు, బిక్షమయ్య, మనోహర్, సుచరణ్ శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



సబ్ స్టేషన్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్థల పరిశీలన చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమీపంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాలను గురువారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఎన్పీడీసీఎల్ సీఈ అశోక్ తో కలిసి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, సిరిసిల్ల డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వల్లంపట్లలో ఆరోగ్య వారోత్సవాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలములోని వల్లంపట్ల గ్రామములో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గురువారం ఆరోగ్య వారోత్స వాలు నిర్వహించారు.గ్రామ సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన వారోత్సవములో ఆహార భద్రత నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఉన్నంతలో మంచి పోషక ఆహారం తీసుకుంటే రోగాలు దరిచేరవని సూచించారు.దాదాపు 60 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు అందించారు.ఈ కార్యక్రమంలోవైద్యులు జీవన జ్యోతి,సూపర్ వైజర్ శోభారాణి,కార్యదర్శి శ్రీనివాస్,ఏ ఎన్ ఎం సుమలత,ఆశాలు రేణుక,శ్యామల,రజిత, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం పాపయ్య పల్లె గ్రామంలో సబ్ స్టేషన్ మంజూరు చేయడం పట్ల రైతులు,కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ 3 కోట్ల 40 లక్షల రూపాయలతో పాపయ్య పల్లె,గోపాలరావు పల్లె, తాడూరు,బెంద్రం పల్లె గ్రామాల రైతులకు,గృహ వినియోగధారులకు లో ఓల్టేజ్ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించడం కోసం 33/11కెవి సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఈ సెస్ పరిధి లోని గ్రామాలల్లో రైతులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎన్పీడీసీఎల్ అధికారి బిక్షపతికి కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రి వర్గ నాయకులు,స్థానిక నేత కేకే మహేందర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరల్ల నర్సింగం గౌడ్,తాడురు సర్పంచ్ సధానందం,డైరెక్టర్స్ తిరుపతి రెడ్డి,పరుశురాం, శైలజ,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వేల్పుల సాయి ప్రసాద్,మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ నాయకులు శ్రీరామ్,కిషన్,ప్రేమ్ రైతులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎయిడ్స్ మహమ్మారి పట్ల అవగాహన కలిగి ఉండాలి



## -జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి సుజాత

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** సెకండ్ ఫేజ్ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జరిగే ఆరోగ్య వారోత్సవాల నేపథ్యంలో గురువారం ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగించడానికి వాకతాన్ (రెడ్ రన్) ఎయిడ్స్ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి సుజాత ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టర్ కార్యలయం నుండి రాజీవ్ బైపాస్ వరకు సాగింది. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ఎం జి కృష్ణమూర్తి గవర్నమెంట్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో వైద్య సిబ్బంది, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు మెడికల్ కళాశాల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఎయిడ్స్ వ్యాధి లక్షణాల గురించి, వ్యాపించే విధానం గురించి, వ్యాధి తీవ్రత గురించి అవగాహన కలిగి ఉండాలని, ప్లేకార్డు చేత పట్టుకొని, నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. కళాజాత బృందాలు ఎయిడ్స్ వ్యాధి పట్ల పాటలు పాడుతూ ప్రజలను చైతన్య పరిచారు. అనంతరం మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ట్రాన్స్ జెండర్ లకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 27 మందికి వైద్య సేవలు అందించి రక్త పరీక్షలు చేశారు. ఎయిడ్స్ వాకతన్ (రెడ్ రన్) కార్యక్రమలో భాగంగా జిల్లా కేంద్ర కారాగారంలో ఉన్న 33 మంది ఖైదీలకు ఎయిడ్స్ కు సంబంధించిన సిఫిలిస్ గనేరియా రక్త పరీక్షలతో పాటు టీబీ స్క్రీనింగ్, కంటి పరీక్షలు, దంత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, గవర్నమెంట్ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ కృష్ణమూర్తి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీల్ కుమార్, జిల్లా ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ఉప వైద్యాధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి వైద్య అధికారులు డాక్టర్ సంతోష్, డీపీవో రవీందర్, వైద్య సిబ్బంది, ఆంటీ రెట్రో వైరల్ కేంద్ర సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా నిర్మించబడ్డ సర్దార్ వల్లభాయ్ సత్రంపై విచారణ చేపట్టాలి



**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:** జగిత్యాల పట్టణ కేంద్రంలో గాంధీనగర్ మాదిగ సంఘ భవనంలోపట్టణ అధ్యక్షులు బొల్లారపు దివాకర్. మాదిగ ఆధ్వర్యంలో గురువారం ప్రెస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం మాదిగ మాట్లాడుతూ పట్టణంలో నీ సర్దార్ వల్లభాయ్ పటేల్ సత్రం ప్రజలకు సంబంధించిన ప్రభుత్వ ఆస్తిని వైశ్య సంఘం కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టడాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నా అని అన్నారు ఈ విషయంలో జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అదే సమయంలో ఎమ్మెల్సీ కొనసాగినటువంటి జీవన్ రెడ్డి నిర్లక్ష్యం వహించడం వల్లే కోట్లాది రూపాలు విలువచేసే ప్రభుత్వ ల్యాండ్ వైశ్యులు అక్రమంగా కబ్జా చేసి అక్రమంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడం జరిగింది చిట్టి విషయంలో జిల్లా కలెక్టర్ దృష్టి సారించి అక్రమ నిర్మాణం పై విచారణ చేపట్టి అక్రమంగా కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరికిషన్ మాదిగ ఎమ్మార్పీ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె. అనిల్ మాదిగ జిల్లా కార్యదర్శి సంగెపు ముత్తు మాదిగ జిల్లా ప్రచార కార్యదర్శి మీసాల సాయిలు మాదిగ జగిత్యాల నియోజకవర్గ కన్వీనర్ అయితే మన కోడేటి సునీల్ మాదిగ బోనగిరి లక్ష్మణ్ మాదిగ మారంపల్లి శంకర్ మాదిగ రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభమైన పోచమ్మ తల్లి ప్రతిష్ఠాపన మహోత్సవాలు

## -నాలుగు రోజుల పాటు వైభవంగా వేడుకలు
## -భక్తులకు అన్నసంతర్పణ, ప్రత్యేక పూజలు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని లోకమాత శ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాల యంలో స్థిర ప్రతిష్ఠాపన మహో త్సవాల కార్యక్రమం వేడుకలు 9వ తేదీ గురువారం నుండి 12 వరకు అత్యంత వైభవంగా నిర్వ హించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు రాచకొండ చందు తెలిపారు. గ్రామ ప్రజలతో పాటు భక్తుల సమక్షంలో జరగనున్న ఈ మహోత్స వానికి విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి స్వరూపిణిగా భావించే పోచమ్మ తల్లి, గ్రామ ప్రజలను రక్షించటానికి కొత్తగా నిర్మించిన ఆలయంలో శిలారూపంలో ప్రతిష్ఠించబడనుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని, భక్తులందరూ కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.

### ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు

గురువారం రోజున గ్రామ ప్రదక్షిణతో ప్రారంభమయ్యే ఈ ఉత్సవాల్లో విగ్రహ ఊరేగింపు, గణపతి పూజ, పుణ్యాహవాచనం, అంకురారోపణ వంటి వైదిక కార్యక్రమాలు జరుగుగా, 10న యాగశాల ప్రవేశం, కుంభస్థాపన, అగ్ని ప్రతిష్ఠ, లలిత సహస్రనామ పారాయణం నిర్వహిస్తారు. 11న నిత్యపూజలు, రుద్ర హోమం, కుమారిపూజ, ధాన్య, పుష్పాదివాస కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

### ప్రధాన ప్రతిష్ఠా కార్యక్రమం 12వ తేదీన...

ఏప్రిల్ 12న ఉదయం శుభ ముహూర్తంలో యంత్ర, బింబ, ప్రాణ ప్రతిష్ఠాపన, నేత్రోన్మీలనం, మహాపూర్ణాహుతి, శాంతి కళ్యాణం వంటి ముఖ్య కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం తీర్థప్రసాద వితరణ, మహదాశీర్వచనం జరుగుతుందని తెలిపారు. ఈ నాలుగు రోజుల పాటు భక్తులకు అన్నప్రసాదం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతిహాస ప్రవచనాలు ఏర్పాటు చేయనున్నారు. శుక్రవారం రోజు సుహాసినులచే సామూహిక కుంకుమార్చన కూడా నిర్వహించబడుతుంది. ఈ మహోత్సవ కార్యక్రమాలను శ్రీ నంబి రామ్ గోపాలాచార్యులు, శ్రీ నంబి నృసింహాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా ముదిగంటి జితేందర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..** నమ్మిన సిద్ధాంతం కోసం, దేశభక్తి ధ్యేయంగా ప్రాణాలర్పించిన జాతీయ విప్లవ వీరుడు 'టైగర్' ముదిగంటి జితేందర్ రెడ్డి త్యాగం వెలకట్టలేనిదని పలువురు నాయకులు కొనియాడారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని భారత్ సురక్ష సమితి కార్యాలయంలో ముదిగంటి జితేందర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు అమరవీరులు రామన్న, గోవన్నల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు, ముత్యాల రామ్ లింగ



రెడ్డి, గండ్ర ప్రసాద్ రావు, కౌన్సిలర్ అరవ లక్ష్మి, అక్కినపెల్లి కాశీ నాథం, చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, దొనకంటి రాజేశ్వర్ రావు, వేముల దేవరాజం, గండ్ర ప్రవీణ్ రావు, ఎడమల వెంకన్న, మమిడల రాములు, దొనాకంటి గంగాధర్ పటేల్, తునికి అంజన్న, గడాసు భూమన్న, సిరిపురం గంగారాం, కొత్తకొండ బాలన్న, బషెట్టి ప్రభాకర్, కస్తూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



# పూలే జయంతి వేడుకలకు హరి అశోక్ కుమార్‌కు ఆహ్వానం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలకు టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కు ఆహ్వానం పంపారు. ఏప్రిల్ 11న నెక్లెస్ రోడ్డులో 16 అడుగుల పూలే దంపతుల కాంస్య విగ్రహాలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని ఆ ఆహ్వాన పత్రికలో పేర్కొన్నట్లు హరి అశోక్ కుమార్ తెలిపారు.

# కొడిమ్యాల తహసీల్దార్‌గా నరేష్ నియామకం

## పరిపాలన బలోపేతానికి కలెక్టర్ ఉత్తర్వులు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జిల్లాలో పరిపాలన బలోపేతం కోసం తహసీల్దార్ల స్థాయిలో మార్పులు చేప ట్టారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఉత్త ర్వుల మేరకు ఈ నియామకాలు అమ ల్లోకి వచ్చాయి. కలెక్టర్ కార్యా లయంలో సూప రింటెండెంట్‌గా పనిచేస్తున్న డి. నరేష్‌ను కొడిమ్యాల తహసీల్దార్‌గా నియమించారు. ప్రస్తుతం కొడిమ్యాలలో తాత్కాలిక తహసీల్దార్‌గా ఉన్న ఎం. కిరణ్ కుమార్‌ను మల్యాల మండల తాత్కాలిక తహసీల్దార్‌గా బదిలీ చేశారు. కొడిమ్యాల మండల తహసీల్దార్ గా నరేష్ కార్యాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి బాధ్యతలు స్వీకరించారు.

# పొలాసలో 'జీకే రైతు సమన్వయ సమితి' క్యాలెండర్ ఆవిష్కరణ

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ పొలాసలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో 'జీకే రైతు సమన్వయ సమితి'ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పరిశోధన శాస్త్రవేత్త స్పందన సమక్షంలో, రైతు సమన్వయ అధ్యక్షులు చీటి శిరీష ,గూడూరి స్వామి రెడ్డి ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సలహాదారు చీటి సంతోష్ రావుతో పాటు ఇతర పరిశోధన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీటి శిరీష మాట్లాడుతూ ఆధునిక పద్ధతుల్లో, తక్కువ పెట్టుబడితో సేంద్రీయ వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడులు సాధించే రైతులకు 'ఉత్తమ రైతు అవార్డులు'అందజేస్తామని ప్రకటించారు. వరి, మొక్కజొన్న, జొన్నలు, గోధుమ, మిర్చి, కూరగాయలు వంటి పంటలను వినూత్నంగా పండించే రైతులను జిల్లా స్థాయిలో గుర్తించి సన్మానిస్తామని తెలిపారు. అలాగే సామాజిక సేవలో ముందున్న వారికి కూడా అవార్డులు ప్రధానం చేస్తామన్నారు. ప్రభుత్వం రైతుల కష్టాలను గుర్తించి తక్షణమే రుణమాఫీ చేయాలని, సకాలంలో రైతుబంధు అందించి, గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, 50 ఏళ్లు నిండిన ప్రతి రైతుకు నెలకు 5,000 రూపాయల పెన్షన్, జీవిత బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. అవార్డుల కోసం రైతులు తాము పాటించిన సాగు పద్ధతులను లేదా తాము చేసిన సామాజిక సేవకు సంబంధించిన ఆధారాలను వీడియో లేదా రాతపూర్వక రూపంలో 9949705185, 7995657789అనే వాట్సాప్ నంబర్లకు పంపాలని సూచించారు. రైతులందరూ వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెంది దేశానికి ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## మెడికవర్ లో న్యూరో ఎండోస్కోపీతో పునర్జన్మ

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

10 సార్లు సర్జరీలు విఫలమై నిరాశలో ఉన్న ఒక రోగికి న్యూరో ఎండోస్కోపీతో పునర్జన్మప్రసాదించినట్లు హైదరాబాద్ మెడికవర్ హాస్పిటల్స్ ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ రమేష్ శిఘాకొల్లి తెలిపారు..గురువారం కరీంనగర్ లో ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన వివరాలు వెల్లడించారు. .కరీంనగర్ జిల్లాకు చెందిన ఒక వ్యక్తి హైడ్రోసెఫాలస్ వ్యాధితో బాధపడుతూ హాస్పిటల్ కి వచ్చాడు.ఇది మెదడులో సెరిబ్రో స్పైనల్ ఫ్లూయిడ్ అధికంగా పేరుకుపోయి, మెదడుపై తీవ్ర ఒత్తిడి కలిగించే పరిస్థితి ఉంటుందన్నారు. తీవ్రమైన తలనొప్పి, అతి నిద్ర, అలసట,రోజువారీ పనులు చేసుకోలేక పోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు.గతంలో ఈ సమస్య కోసం సుమారు 10 సార్లు షంట్ సర్జరీలు జరిగాయన్నారు.అయితే, ప్రతిసారీ షంట్ బ్లాక్ అవ్వడం లేదా ఇన్ఫెక్షన్లు రావడం వల్ల సమస్య పరిష్కారం కాలేదన్నారు.న్యూరో ఎండోస్కోపీ తో తన నేతృత్వంలోని బృందం ఈ కేసును సవాలుగా తీసుకుందన్నారు. పదే పదే షంట్ ఫెయిల్యూర్ అవుతుండటంతో, వారు ఆధునిక న్యూరో ఎండోస్కోపీ విధానాన్ని ఎంచుకున్నట్లు పేర్కొన్నారు.ఇది ఒక మినిమల్లీ ఇన్వాసివ్ సర్జరీ అందులో తల భాగంలో చిన్న రంధ్రం చేసి, ఎండోస్కోప్ సహాయంతో మెదడు లోపల ద్రవం




ప్రవహించడానికి సహజమైన కొత్త మార్గాన్ని సృష్టిస్తారన్నారు.ఈ పద్ధతిలో శరీరంలో ఎటువంటి బాహ్య ట్యూబులు లేదా షంట్ పరికరాలను అమర్చాల్సిన అవసరం ఉండదన్నారు. ఇన్ఫెక్షన్లు లేదా బ్లాక్ అయ్యే ప్రమాదం దాదాపు ఉండదన్నారు.చికిత్స అనంతరం రోగి వేగంగా కోలుకున్నట్లు తెలిపారు.గత నాలుగు నెలలుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకుండా ఆయన సాధారణ జీవితాన్ని గడుపుతున్నాట్లు తెలిపారు. సమస్యలకు షంట్ ఒక్కటే మార్గం కాదు,ఇప్పుడున్న ఆధునిక సాంకేతికతతో, ముఖ్యంగా న్యూరో ఎండోస్కోపీ ద్వారా శాశ్వత పరిష్కారం చూపవచ్చన్నారు. రోగులు ఆశ కోల్పోకుండా సరైన సమయంలో నిపుణులను సంప్రదించడం ముఖ్యమున్నారు.పదే పదే సర్జరీలు విఫలమైనా పట్టువదలకుండా వైద్యులు చూపిన చొరవ, ఆ కుటుంబంలో కొత్త వెలుగులు నింపిందన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ సాధించిన ఈ విజయం వైద్య రంగంలో అత్యాధునిక సాంకేతికత ప్రాధాన్యతను చాటిచెప్పిందన్నారు.

# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్ విద్యార్థులకు ఒలంపియాడ్ లో బంగారు పతకాలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

విద్యార్థులకు సాంఘిక శాస్త్రంపై అవగాహన ఉండాలని, వాటిలోని విషయాలపై పట్టు సాధించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో చెందినటువంటి విద్యార్థులకు అంతర్జాతీయ సోషల్ స్టడీస్




ఒలంపి యాడ్లో బంగారు పతకాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థికి సోషల్ స్టడీస్ పై అవగాహన ఉండాలని వాటిలోని విషయాలను విశ్లేషణాత్మకంగా తెలుసుకొని వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీ పరీక్షలకు హాజరై విజయాలను నమోదు చేయాలని చెప్పారు. సాంఘిక శాస్త్రంతో పోటీ పరీక్షలలో సైతం విజయాలను చాలా సులభంగా సాధిస్తారని అభిప్రాయపడ్డారు. సాంఘిక శాస్త్రంలోని విషయాలు కేవలం పోటీ పరీక్షలకే కాకుండా సామాజిక అవగాహన పెంపొందించుటకు చాలా ఉపకరిస్తాయని చెప్పారు.ఈ నిర్వహణలో భాగంగా ఇటీవల కాలంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయినా సిల్వర్ జోన్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి అంతర్జాతీయ సోషల్ స్టడీస్ ఒలింపియాడ్ లో పాఠశాలకు చెందినటువంటి పలువురు విద్యార్థులు బంగారు పతకాలతో పాటు రజత పతకాలను సాధించడం చాలా గొప్ప విషయం అన్నారు. కోలా అతిథి కిషన్, వి.వేద విహార్, బి. కార్తికేయ గౌడ్, విగ్నేష్, హెచ్.శ్రీహాన్, చైతన్య తదితరులు బంగారు పతకాలతో పాటు సర్టిఫి కెట్లను గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థుల ందరికీ పుష్పగుచ్ఛాలను అందజేసి భవిష్యత్తులోను మరిన్ని విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు...

## కలిసికట్టుగా మాధకద్రవ్యాలనునిర్మూలిద్దాం

### కరీంనగర్ ను ఆదర్శంగా నిలుపుదాం

### కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:

అందరం కలిసి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలిద్దామని కరీంనగర్ జిల్లాను ఆదర్శంగా నిలుపుదామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, యువత, తల్లిదండ్రులు సమిష్టిగా మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలని కోరారు.గురువారం జిల్లాస్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలలు విద్యాసంస్థల్లో విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాధకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ వాడకంపై ఉక్కు పాదం మోపాలని సూచించారు. వైద్యుల చీటీ లేకుండా మత్తు కలిగించే మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్ పైనే కాకుండా మద్యపానం, ధూమపానం అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. జిల్లాలో అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పోలీస్, ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. పకడ్బందీగా విధులు నిర్వర్తించాలన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో జిల్లా అగ్రస్థానంలో నిలిపేలా సమిష్టిగా కృషి చేద్దామని పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనకు పోలీసు శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నదన్నారు. ఎక్కడికక్కడ ఉక్కు పాదం మోపుతున్నామని కఠినంగా వ్యవహరిస్తున్నామని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, అమ్మకం తదితర అంశాల్లో ఇటీవల ఐదు కేసులు నమోదు చేశామన్నారు. పదిమందిని అరెస్టు చేశామని పేర్కొన్నారు. పాఠశాలలు విద్యాసంస్థలకు దగ్గర్లో పాన్ షాపులు సిగరెట్ షాపులు ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. డ్రగ్స్ అమ్మకాలు, వినియోగం, రవాణా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎంతటి వారు ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఎంఅండ్ హెచ్ ఓ వెంకటరమణ, ఆర్డీవోలు మహేశ్వర్,రమేష్ బాబు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి, యాంటీ నార్కోటిక్స్ టీం ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ఫలితాల్లో మోడల్ గా నిలవాలి...విద్యార్థులు మంచి ప్రతిభ చూపాలి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ ఫలితాల్లో సరికొత్త చరిత్ర సృష్టించాలనీ, ఇందుకు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను కలెక్టర్ సందర్శించారు. పాఠశాల పరిసరాలను పర్యవేక్షించారు. పాఠశాల విస్తీర్ణం ఎంత, విద్యార్థులు ఎంతమంది చదువుతున్నారు, విద్యాభ్యాసం ఎలా ఉంది తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముల్కనూరు గ్రామంలోని మోడల్ స్కూల్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. ఎలా చదువుతున్నారు, వసతులు ఎలా ఉన్నాయి, పరీక్షలు ఎలా రాస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. మోడల్ స్కూల్ పరిసరాలు, భవన సముదాయాన్ని పరిశీలించారు. ఏమైనా పెండింగ్ వర్క్స్ ఉంటే వెంటనే కంప్లీట్ చేయాలని ఆదేశించారు. విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓకే మహేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో విజయ్ కుమార్, సర్పంచ్ సాంబారి భారతమ్మ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ పాల్గొన్నారు.



## ప్రజలు మెచ్చేలా వైద్య సేవలు అందించండి అప్పుడే మంచి గుర్తింపు వస్తుంది

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

చిగురుమామిడి, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సేవలపై పేషంట్లతో మాట్లాడారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? సేవలు ఎలా ఉన్నాయి? అని ఆరా తీశారు. అదేవిధంగా వైద్యులతోనూ మాట్లాడారు. ప్రజలు మెచ్చే విధంగా వైద్య సేవలు అందించాలని అప్పుడే వైద్యులకు ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. దీంతోపాటు ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం మరింత పెరుగుతుందన్నారు. పేషంట్లకు బాధ్యతాయుతంగా వైద్య సేవలు అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీ, ఓపి గది ఇతర విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా పక్కనే ఉన్న పల్లె దవాఖాన ను జిల్లా కలెక్టర్ సందర్శించారు.



ఇక్కడ వైద్య సేవలపై అటు ప్రజలు ఇటు అధికారులతోనూ మాట్లాడారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలంతా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రెండు చోట్ల మందులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ జగదీశ్వర్ తహసిల్దార్ రమేష్ వైద్యాధికారి సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వెంకటేశ్వర్లపల్లి గ్రామస్తులు...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట మానేరు వాగు పరివాహక ప్రాంతం నుండి విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నదని తను ఇసుక రవాణాను అరికట్టాలని మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామస్తులు గురువారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్టు ఉదాసీన వైఖరి ప్రదర్శించడం పట్ల స్థానికంగా ఉన్న గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జమ్మికుంట మండల పరివాహక ప్రాంతంలో ఉన్న మానేరు వాగు నుండి వందలాది ట్రాక్టర్ల ద్వారా విలాసాగర్, కొండపాక గ్రామాలకు చెందిన అక్రమ ఇసుక రవాణా దారులు రాత్రి పగలు తేడా లేకుండా యదేచ్ఛగా దందా కొనసాగిస్తున్న పట్టించుకునే అధికారులు లేకపోవడంతో మూడు పువ్వులు ఆరు కాయలు అనే విధంగా ఇసుక వ్యాపారం కొనసాగుతుంది. అక్రమ ఇసుక రవాణా చేయకుండా కోరపల్లి గ్రామ శివారుతో పాటు నాగంపేట గ్రామాలలో చెక్పోస్టులను ఏర్పాటు చేసినప్పటికీ చెక్పోస్టులలో విధులు నిర్వహించే కొంతమంది పోలీసులు ఇసుక రవాణా దారుల వద్ద డబ్బులు వసూలు చేస్తూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికంగా ఉన్న గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెక్పోస్టులు ఏర్పాటు చేసినప్పటికీ రాత్రివేళ తెల్లవారుజామున పదుల సంఖ్యలో ట్రాక్టర్లు రావడంతో అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది ఇసుక రవాణా దారులు చెక్పోస్టులు ఏర్పాటు చేయడంతో కోరపల్లి గ్రామ శివారులో గల నాగులకుంట ద్వారా వెంకటేశ్వరపల్లి మీదుగా ఇసుక రవాణా చేస్తూ ఉండడం వలన కట్ట పూర్తిగా ధ్వంసం అయిపోయిందని రానున్న వర్షాకాలంలో వర్షాలు ఎక్కువగా వచ్చినట్టయితే గ్రామంలో ఉన్న ఇండ్లలోకి నీరు వస్తుందని వెంకటేశ్వర పల్లి గ్రామస్తులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఇద్దరి కానిస్టేబుల్ లను అక్రమ ఇసుక రవాణా దారులకు సహకరిస్తున్నారనే ఉద్దేశంతో కరీంనగర్ సిపి గౌస్ ఆలం వారికి సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ ఇసుక రవాణా దారులు తమ వ్యాపారాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. మరో అడుగు ముందుకేసి ఇందిరమ్మ ఇండ్ల టోకెన్లను సైతం డూప్లికేట్ గా ముద్రించి వాటిని సైతం వారి అవసరాలకు వినియోగించుకుంటున్నారు. వెంకటేశ్వరపల్లి గ్రామస్తులందరూ తమ గ్రామం గుండా ఇసుక రవాణా కొనసాగడం వల్ల తమ రోడ్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తామని వారు పేర్కొన్నారు. రాత్రివేళల ఇసుక రవాణా జరగకుండా బ్లూ కోర్టు టీములను ఏర్పాటు చేసి అదేవిధంగా చెక్పోస్ట్ ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జమ్మికుంట పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు.



## డంపింగ్ యార్డ్ ను వెంటనే రద్దు చేయాలి..

### బీఎస్పీ నాయకుల డిమాండ్..

### 18వ రోజుకు చేరిన నిరాహారదీ

**జమ్మికుంట/హుజూరాబాద్,ప్రభాతవార్త :**

హుజరాబాద్ నియోజక వర్గంలోని హుజూరాబాద్ సిర్సపల్లి గ్రామాల మధ్య ప్రభుత్వం నెలకొల్పుతున్న వేస్ట్ టు ఎనర్జీ పవర్ (డంపింగ్ యార్డ్ ) ప్రాజెక్టును రద్దు చేయాలని అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న 18వ రోజు రిలే నిరాహార దీక్షను గురువారం బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు దీక్షను చేపట్టారు. ఈ దీక్షను హుజురాబాద్ అధ్యక్షులు మంద సమ్మయ్య సమన్వయకర్తగా వ్యవహరించగా, ఈ సందర్భంగా బీఎస్పీ జోన్ ఇంచార్జ్ పల్లె ప్రశాంత్ మాట్లాడుతూహుజురాబాద్ ప్రాంత ప్రజలకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్యాన్ని కానుకగా ఇచ్చి ప్రజా జీవితాన్ని, పాడి పంటలను, ప్రకృతి సమతుల్యతను నాశనం చేస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఈ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ని రద్దు చేయని పక్షంలో జరిగే తీవ్ర పరిణామాలకు, ప్రజా ఆందోళనలకు బాధ్యత వహించాలని ఉంటుందని ఆయన హెచ్చరించారు. మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఈ పోరాటానికి నాయకత్వం వహిస్తామని తెలపడం, హుజూరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ ప్లాంట్ రద్దు చేసే వారికి పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తానని ముందుకు రావడం, కాంగ్రెస్ హుజురాబాద్ అసెంబ్లీ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్లాంట్ రద్దు చేస్తా అని పేర్కొనడం, కొత్తగా ఎన్నికైన మున్సిపాలిటీ చైర్మన్, సభ్యులు అందరూ ప్లాంట్ రద్దుకై తీర్మానం చేయడాన్ని ఆహవహిస్తున్నామన్నారు. ఏప్రిల్ 14 వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గనుక ప్లాంటు రద్దు చేయని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజాపోరాటాలకి ఎజెండా రూపొందిస్తామని హెచ్చరించారు. బీఎస్పీ పార్టీ ఎజెండా, ప్రజా ఎజెండా అని, హుజురాబాద్ ప్రాంత ప్రజల జీవితాలని నాశనం చేసే ఈ కాలుష్య భూతాన్ని తరిమికొట్టే వరకు ఆకలిపక్ష జేఏసీ కమిటీ ఇచ్చే ఏ కార్యక్రమానికైనా బీఎస్పి సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆయన అన్నారు. ఈ దీక్షకు స్థానిక న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి సంఘీభావం తెలిపడం సంతోషకరమని, న్యాయవాదులందరూ ముక్తకంఠంతో వేస్ట్ టు!! ఎనర్జీ ప్లాంట్ ని రద్దు చేయాలని డిమాండ్ చేసారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయని పక్షంలో చట్టవరంగా కోర్టులో న్యాయపోరాటం చేస్తామని న్యాయవాదులు తెలిపారు. బీసీ ఉద్యమకారులు చందుపట్ల జనార్దన్, సందెల వెంకన్న ఈ దీక్షకు మద్దతు తెలిపారు. రిలే నిరాహార దీక్ష అనంతరం అఖిల పక్ష నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి స్థానిక తహసీల్దార్ కి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పి పార్లమెంట్ ఇంచార్జ్ దొడ్డె సమ్మయ్య, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు గిన్నారపు మహేందర్, హుజరాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ లు అంబాల ప్రభు, వేల్పుల మల్లేశం, సీనియర్ నాయకులు మారెపల్లి మొగిలయ్య, గరిగే చంద్రయ్య, కండె తిరుపతి,రామ్ శ్రీనివాస్, అచ్యుత్, మల్లయ్య యాదవ్, మంద జగన్, అఖిల పక్ష జేఏసీ కమీటీ సభ్యులు పల్కల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, హన్మంతరావు, తునికి రవి, తునికి సమ్మయ్య, జయపాల్ రెడ్డి లతో పాటు పలువురు పాల్గొన్నారు.




## గూడూరు పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ.

### .పాఠశాల అభివృద్ధికి సర్పంచ్ ప్రాధాన్యత..

**కమలాపూర్: ప్రభాత వార్త.**

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి గురువారం సర్పంచ్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈజీఎస్ పథకం ద్వారా రూ.32 లక్షల నిధులు మంజూరు కావడంతో స్థానిక సర్పంచ్ వనజ కళాధర్ ఈ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు పాఠశాల అభివృద్ధి చాలా అవసరమని, ఈ దిశగా తమ పూర్తి సహకారం ఉంటుందని సర్పంచ్ పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి సర్పంచ్, గ్రామస్తుల సహకారం ఎంతో ఉందని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ మమత నాగరాజు, వార్డు సభ్యులు పిల్లల రాజు, శివ, మధు, ప్రసాద్, పాక రాజు, పాఠశాల ఉపాధ్యాయులుజె కె. నాయుడు, అనిల్ కుమార్, శ్రీరామ చంద్రమూర్తి, మాధురి, సంధ్య రాణి, జయ, లలిత, విష్ణు ప్రియ, నాయకులు నరేష్, కుమారస్వామి, చంద్రశేఖర్, అంగన్వాడి టీచర్ కోమల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## ముద్దసాని రాజకీయ జీవితం..

### నేటి తరానికి ఆదర్శం.. కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్

### హుజురాబాద్ నియోజకవర్గం నుండి కదిలివెళ్లిన నాటి పసుపు దండు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్, నాటి కమలాపూర్, నేటి హుజురాబాద్ నియోజకవర్గాల ప్రజల్లో 20 వసంతాలు తిరుగులేని రాజకీయ రథసారథిగా రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిన దివంగత రాష్ట్ర మాజీ మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి రాజకీయ జీవితం నేటి తరానికి స్పూర్తిదాయకమని, ఆదర్శమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ కొనియాడారు. గురువారం కరీంనగర్ పట్టణ శివారులోని సదాశివపల్లి వద్ద ఆయన 14వ వర్ధంతి సందర్భంగా ఆవిష్కరించిన కాంస్యవిగ్రహానికి హజరైన ప్రభుత్వ విప్ విజయరమణరావు, మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారయణ, మాజీ మంత్రి గంగుల కమలాకర్, కరీంనగర్ కార్పోరేషన్ మేయర్ శ్రీనివాస్, సుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు ముద్దసాని దామోదర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంస్మరణ సభలో ప్రణవ్ మాట్లాడుతూ రాజకీయాల్లో ప్రజల అవసరాలకోసం పనిచేసిన కరీంనగర్ జిల్లా టైగర్‌గా, నమ్మకానికి విశ్వసనీయతకు మారుపేరు తెచ్చుకున్న నాయకుడు ముద్దసాని దామోదర్ రెడ్డి అని ఒడితల ప్రణవ్ కొనియాడారు. పెద్దపల్లి శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ విజయ రమణరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి సభకు ఆయన హజరైయ్యారు. ముద్దసాని దామోదర్ రెడ్డి నాటి కమలాపూర్, నేటి హుజురాబాద్ నియోజకవర్గంలో ఆనాడు రాజకీయాలంటే నిబద్దదతతో కూడుకున్న ప్రజలకు సేవలు అందించాలనే తపన.. తాపత్రేయంతో నాలుగు సార్లు గెలుపొంది, మూడు సార్లు రాష్ట్ర మంత్రి వర్గంలో క్యాబినేట్ మంత్రిగా కొనసాగి నాటి ఉమ్మడి రాష్ట్రానికి కరీంనగర్ జిల్లాకు, కమలాపూర్ నియోజకవర్గానికి ఆయన పేరు ప్రతిష్టలు తెచ్చారని ఆయన అన్నారు. ముద్దసాని దామోదర్‌రెడ్డి గురించి తెలియని వారులేరంటూ అతిశయోక్తి కాదన్నారు. దివంగత నేత దామోదర్ రెడ్డి వ్యక్తిగతంగా మా కుటుంబానికి మా తాత సింగాపూర్ (ఒడితల) రాజేశ్వర్‌రావుకు చాలా దగ్గరి ఆత్మీయుడని, ఆయన పాటించిన రాజకీయ విలువలు మాలాంటి నేటి యువతరం నాయకులు నేర్చుకోవల్సింది చాలా ఉందన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజాజీవితంలో ప్రజల కోసం, ప్రజల సంక్షేమంకోసం పనిచేస్తామని హుజురాబాద్ నియోజకవర్గంలో ముద్దసాని దామోదర్ రెడ్డి విగ్రహా ఏర్పాటుకు తాను కృషి చేస్తానని ప్రణవ్ వెల్లడించారు. దామోదర్‌రెడ్డికి రాష్ట్ర వ్యాప్తంగా వీరాభిమానులు ఉండేవారని, ఉమ్మడి జిల్లా పరిధిలో ఆయనకు అభిమానులు అధిక సంఖ్యలో ఉండేవారని, ఆయన రాజకీయ విలువలు, ఆయన పాటించిన పద్దతుల్లో ముందుకు సాగుతున్నామని పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణరావు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాల నుండి ముద్దసాని దామోదర్ రెడ్డి అనుచరులు, ఆయన వీరాభిమానులు వందల సంఖ్యలో పసుపు దండుగా తరలివెళ్లి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్, జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారయణరావు, పింగిలి రమేష్, బాల్సాని రమేష్, పొడేటి రామస్వామి, ఎక్కటి సంజీవరెడ్డి, పొనగంటి మల్లయ్య, బైరి సత్యం, కె శ్రీకాంత్‌రెడ్డిలతో పాటు వందలాది మంది ఈ కార్యక్రమానికి హజరైయ్యారు.





# పోలీస్ ఉద్యోగాల సాధనలో యువత ముందడుగు వేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పోలీస్ ఉద్యోగాల సాధనలో యువత ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకాంక్షించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పెద్దపల్లి యువశక్తి ప్రోగ్రామ్‌లో భాగంగా మెగా మాక్ టెస్ట్ పోస్టర్‌ను కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలని కోరారు. ఎస్.ఐ, కానిస్టేబుల్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం ఈ నెల 12వ తేదీ ఆదివారం ఉదయం 6:00 గంటలకు గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం మరియు సీ.ఈ.ఆర్ క్లబ్ లో మెగా మాక్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాత పరీక్షతో పాటు ఫిజికల్ ఈవెంట్స్ కూడా పోలీస్ నియామక బోర్డు నిబంధనల ప్రకారం ఉంటాయని కోయ శ్రీ హర్ష వివరించారు. ప్రతిభ కనబర్చిన వారికి రాత పరీక్ష మరియు ఫిజికల్ ఈవెంట్స్ లో విడివిడిగా మొదటి బహుమతి 10,000 రూపాయలు, రెండో బహుమతి 5,000 రూపాయలు, మూడో బహుమతి 2,000 రూపాయలు, నాలుగో బహుమతి 1,000 రూపాయలు అందజేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 10వ తేదీలోపు క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, సందేహాల కోసం 9949 725997, 95736 88952, 8333 044460 నంబర్లకు ఫోన్ చేయాలని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోయ శ్రీ హర్ష తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంఓ డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, లెంకల మహిపాల్ రెడ్డి (ఎక్స్ ఆర్మీ), యంగ్ ఇండియా మిషన్ సభ్యురాలు శ్వేత రెడ్డి, సిరిప్రియా దర్శిని పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్ సస్పెన్షన్

**అధికారిపై అనుచిత వ్యాఖ్యలు**

**ఫోన్ సంభాషణలో క్రమశిక్షణా లోపం**

**కలెక్టర్ ఆదేశాలతో తక్షణ చర్యలు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఉన్నతాధికారితో ఫోన్‌లో అనుచితంగా ప్రవర్తించి క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడిన అంగన్‌వాడీ టీచర్‌పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వేటు వేశారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. రామగుండం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఇందిరానగర్5 అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా పనిచేస్తున్న నాగమల్యాల స్వర్ణలత బుధవారం స్థానిక ప్రాజెక్ట్ అభివృద్ధి అధికారి తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా తాను అంగన్‌వాడీ టీచర్ల నాయకురాలినని పేర్కొంటూ, అధికారిణి విధులను ప్రశ్నిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు వెల్లడైంది. పరిపాలనా వ్యవహారాల్లో అనవసర జోక్యం చేసుకోవడం, పై అధికారిపై గౌరవం లేకుండా అధిక స్వరంతో మాట్లాడటం వంటి చర్యలు తీవ్ర క్రమశిక్షణా లోపంగా జిల్లా యంత్రాంగం గుర్తించింది. జిల్లా సంక్షేమ అధికారి సమర్పించిన నివేదిక ఆధారంగా స్వర్ణలతను తక్షణం విధుల నుండి సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సస్పెన్షన్ కాలంలో ఇందిరానగర్5 అంగన్‌వాడీ కేంద్ర బాధ్యతలను సంబంధిత సహాయకురాలికి అప్పగించారు. ఉత్తర్వులను వెంటనే అమలు చేసి నివేదిక సమర్పించాలని సంబంధిత పర్యవేక్షకురాలిని కలెక్టర్ ఆదేశించారు.

# జిల్లా ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు

**డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్‌ను సత్కరించిన**

**బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోని విధంగా నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నాలుగు రాష్ట్ర స్థాయి అవార్డులను డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్ అందుకున్న నేపథ్యంలో, గురువారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొండి సతీష్ మాట్లాడుతూ పేద రోగులకు ఆర్థిక భారం లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్న జిల్లా ఆసుపత్రి వైద్య బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందించారు. అన్ని విభాగాల్లో మేజర్ శస్త్రచికిత్సలు, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, "వైద్యో నారాయణో హరి" అనే మాటకు నిదర్శనంగా వైద్యులు నిలుస్తున్నారని ప్రశంసించారు. ప్రతిరోజూ 1000కి పైగా ఓపీ కేసులు, 200కి పైగా ఐపీ కేసులను జిల్లా ఆసుపత్రి సిబ్బంది సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. గతంలో హైదరాబాద్ వంటి నగరాల్లోనే జరిగే క్లిష్టమైన ఆపరేషన్లను సైతం ఇప్పుడు జిల్లా కేంద్రంలోనే విజయవంతంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేయకుండా, ఇక్కడ అందుబాటులో ఉన్న అనుభవజ్ఞులైన శిశు వైద్య నిపుణుల సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు అరగొండ రాజ్‌కుమార్, మిట్టపల్లి శ్రీను, గుమ్మడి ప్రసాద్, తిరుమలేష్, అరుణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్**



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 యాక్షన్ ప్లాన్ కింద గురువారం 7వ వార్డులోని పల్లె దవాఖానలో హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్ పాల్గొని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అలాగే 14 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు హెచ్ పి వి టీకా తప్పనిసరిగా వేయించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ టీకా ద్వారా భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలను నివారించుకోవచ్చని తెలిపారు. ఈ హెల్త్ క్యాంపులో డాక్టర్ సింధుజ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఆర్పీలు, దవాఖాన సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్‌లో అక్షర యజ్ఞానికి శ్రీకారం

**వయోజన విద్యా బోధకుల శిక్షణ ప్రారంభం**

**నిరక్షరాస్యత నిర్మూలనే లక్ష్యం**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** నిరక్షరాస్యత నిర్మూలనే లక్ష్యంగా అక్షర యజ్ఞాన్ని విజయవంతం చేయాలని ఆసిఫాబాద్ మండల విద్యాశాఖ అధికారి సుభాష్ పిలుపునిచ్చారు. గోదావరిఖనికి చెందిన 'లైఫ్ ఫర్ క్రైస్ట్ మినిస్ట్రీస్' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వ్యవసాయ పరిశోధన కేంద్ర ఆవరణలో వయోజన విద్యా బోధకుల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో మాట్లాడుతూ సమాజంలో వయోజన విద్య ప్రాధాన్యం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా నవ వయోజన విద్య ద్వారా నిరక్షరాస్యుల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన నిపుణులు జయపాల్ రెడ్డి, తబిత బోధకులకు శిక్షణ అందిస్తున్నారు. నాలుగు రోజుల పాటు సాగే ఈ శిబిరంలో వయోజనులకు సులభంగా అర్థమయ్యే విధంగా పాఠాలు బోధించే పద్ధతులను వివరించనున్నారు. కార్యక్రమంలో మాట్లాడిన సంస్థ నిర్వాహకుడు కాసిపేట స్వామిదాస్ సామాజిక బాధ్యతగా ఈ శిక్షణను చేపట్టినట్లు తెలిపారు. ఈ శిబిరంలో సంస్థ సభ్యులతో పాటు సుమారు 20 మంది బోధకులు, పర్యవేక్షకులు జయరాజ్, సుధాకర్, రిచర్డ్ పాల్గొన్నారు.





## పెద్దపల్లి వార్త

# మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి ఐదు రోజుల జైలు

**రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి ఐదు రోజుల జైలు శిక్ష పడిందని రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు తెలిపారు. ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 5 మంది పట్టుబడ్డారని, వీరిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు గురువారం హాజరుపరచగా 3 గురికి 6000 రూపాయల జరిమానా విధించారని తెలిపారు. ఒక వ్యక్తి రెండోసారి పట్టుబడటంతో 05 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వగా, అతడిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు ట్రాఫిక్ సిఐ బి. రాజేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడపరాదని, అలా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, రాంగ్ రూట్ లో వెళ్లకూడదని, అతివేగంగా వాహనాలను నడపరాదని స్పష్టం చేశారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఏప్రిల్ 14న జిల్లా కేంద్రంలో నిర్వహించే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. ఏప్రిల్ 14న ఉదయం 10:00 గంటలకు బస్ స్టాండ్ వద్ద గల అంబేద్కర్ చౌరస్తాలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు.

# విద్యుత్ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండివైఖరి వీడాలి

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జి జ్యోతి**



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** విద్యుత్ కార్మికుల పట్ల ప్రభుత్వం తన మొండివైఖరిని వీడాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జి జ్యోతి డిమాండ్ చేశారు. టీవీఏఈ జేఏసీ పిలుపు మేరకు విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సీఐటీయూ పెద్దపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపింది. పెద్దపల్లి సర్కిల్ కార్యాలయం వద్ద జరుగుతున్న సమ్మెలో జి జ్యోతి, సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న కార్మికుల పట్ల విద్యుత్ సంస్థల యాజమాన్యం నిర్లక్ష్యం వహించడం దారుణమని అన్నారు. వరంగల్ ఎన్పీడీసీఎల్ వద్ద మహాధర్నా చేపట్టినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. ఒకే సంస్థలో రెండు రకాల సర్వీస్ రూల్స్ అమలు చేస్తూ వివక్ష చూపుతున్నారని, అర్హత ఉన్న వారికి కన్వర్షన్ ఇవ్వాలని మరియు అన్మాన్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని కోరారు. జీఓ 11 ద్వారా పీస్ రేట్ మరియు స్పాట్ బిల్లింగ్ కార్మికులకు కనీస వేతనాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు సీఐటీయూ కార్మికులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కిషన్ రెడ్డి, చైర్మన్ ఎల్లయ్యా, యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సిహెచ్ నర్సయ్యా, డివిజన్ కార్యదర్శి నరేష్, కొండయ్యా, ఆర్టిజన్ కార్మికులు జడలు సత్యనారాయణ, కాళీం, అన్మాన్డ్ కార్మికులు మాంకాళి రాజు, చిన్నయ్యా, రమేష్, జగన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఉపాధి పథకంలో మూడు లక్షల మందికి ఉపాధి పనులు

**ప్రతి ఒక్క కూలికి 307 రూ,, చెల్లింపు**

**ఉపాధి కూలీల చే వేసవి లో జాగ్రత్తగా పని చేయించండి**

**ఏ.పి.డి. కొమ్మెర సత్యనారాయణ**

రామగిరి ప్రభాతవార్త



జిల్లాలో ఉపాధి హామీ పథకంలో దాదాపు 3 లక్షల మంది ఉపాధి కూలీలు పని కల్పిస్తున్నామని వారికి రోజుకు 307రూపాయలు చెల్లిస్తున్నామని ఏపీడి కొమ్మెర సత్యనారాయఅన్నారు.గురువారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో రామగిరి ఖిల్లా లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆయన పరిశీలించారు. ఉపాధి కూలీలకు వేసవిలో జాగ్రత్తగా పనిచేయించాలని ముఖ్యంగా ఎండ వేడిమి తగలకుండా ఉదయం 7 గంటల నుండి 11 గంటల లోపు పనులు పూర్తి చేయించాలని, రెండు సార్లు ఎన్.ఏం.ఏం.ఎస్ లో ఆన్ లైన్ ఫోటో దిగాలని కోరారు. రూ. 272 కూలీని రూ. 307 కు పెంచడం జరిగిందని తెలిపారు. 40 మంది కూలీలకు ఒక్క మేట్ ను నియమిస్తామని తెలిపారు. వేసవి తాపం నుండి ఉపశమనం కొరకు షెడ్ నెట్ తో గుడిసెలు వేయాలని, చల్లటి నీరు, మజ్జిగ సరఫరా చేయించాలని సూచించారు. ఓ.ఎస్.ఆర్. పాకెట్ లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వి.బి.జి. రాం జి పథకం గా పేరు నెల రోజుల లో మారుతుందని తెలిపారు. దీనికి అనుకూలం గా పని చేయవలసి ఉంటుందని తెలిపారు. ఐరిస్, ఈకేవైసి ఇబ్బందులు వచ్చిన కూలి లతో మాట్లాడి వాటిని పరిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీడీని సర్పంచ్ పల్లె ప్రతిమపీవీ రావు సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, టెక్నికల్ అసిస్టెంట్ లు మల్కా అఖిల, లింగాల సుప్రియ, సెక్రటరీ గంగుల సంతోష్, డి.ఆర్.పి అనిల్, ఫీల్డ్ అసిస్టెంట్ లు సందేవేన జ్యోతికుమార్ పాల్గొన్నారు.

## మల్యాల పంచాయతీకి వేలం పాటలతో రూ, 10,65,836 ఆదాయం

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మేజర్ గ్రామపంచాయతీ లో గురువారం నిర్వహించిన వేలంపాటల ద్వారా రూ,10,65,836 ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీకాంత్ తెలిపారు,202627 సంవత్సరానికి గాను గ్రామపంచాయతీ ఆధీనంలోని ట్రై బజార్ (శుక్ర వారంసంత) నిర్వహణకై నిర్వహించిన వేలం పాటలో రూ,2,75000 తో యాగండ్ల పరుశరాములు దక్కించుకున్నారని, వాటర్ ప్లాంట్ ను రూ,1,38,600 లకు సంత జలంధర్ రెడ్డి వేలం లో హక్కులు పొందారని తెలిపారు, కాగా గ్రామపంచాయతీకి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ లో 9 షట్టర్ గదుల కు వేలం పాటల నిర్వహించగా రూ,6,52236 ఆ దేవ వచ్చిందని, దుబ్బాక శివకుమార్, దూడం లావణ్య, బేతి లక్షీ ్మనారాయణ, మిట్టపల్లి హరికృష్ణ, నేరెళ్ల ప్రశాంత్, దొంతర వేణి లావణ్య, చిలుక వేణుమాధవ్, జవ్వాజి సుప్రియ, గుండేటి గంగారం లు వేలంలో పాల్గొని ఆయా షట్టర్ గదులను ఏడాది కాలం పరిమితితో హక్కులు పొందారని వివరించారు,కార్యక్రమంలో సర్పంచ్ జయ, ఎంపీ ఓ ఆమని, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ వై బాబు, రమేష్, ఖాన్, వార్డు సభ్యులు పాల్గొన్నారు



## మల్యాల తహసిల్దార్ గా మండలోజు కిరణ్ కుమార్

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం తహసిల్దారుగా మండలోజు కిరణ్ కుమార్ నియమితులయ్యారు, ఇక్కడ పనిచేసిన వసంతను జగిత్యాల ఆర్డిఓ కార్యాలయం కు డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా, కొడిమ్యాల తహసిల్దారుగా ఉన్న కిరణ్ ను మల్యాలకు బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ మేరకు గురువారం మధ్యాహ్నం మల్యాల తహసిల్దార్ కార్యాలయంలో కిరణ్ కుమార్ బాధ్యతలను చేపట్టారు,

## దివంగత నేత దామోదర్ రెడ్డికి ఘన నివాళులు

ఓదెల,ప్రభాతవార్త:



తీగల వంతెన సదాశివపల్లిలో ఏర్పాటు చేసిన మాజీ మంత్రి దివంగత నేత ముద్దసాని దామోదర్ రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఓదెల మండల తాజా మాజీ జడ్పిటిసి గంట రాములు యాదవ్ పాల్గొని మాజీ మంత్రి దివంగత నేత ముద్దసాని దామోదర్ రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. హరిపురం సర్పంచ్ గ్యారవేణి విజయ నాగరాజు యాదవ్, గోపరపల్లి సర్పంచ్ మధ్యవేని రవి యాదవ్ , శానగోండ సర్పంచ్ జీలా రాజు యాదవ్, మాజీ ఉపసర్పంచ్ వేల్పుల సరోజన ఐలయ్య పాల్గొన్నారు.

## అమృత కలశాల పంపిణీతో నారాయణ సేవ

**ప్రతి నెల సేవా కార్యక్రమంలో భాగంగా పంపిణీ**

**అవసరమైన వారికి 16 రకాల వంట సామగ్రి అందజేత**

గోదావరిఖని ,ప్రభాతవార్త:



యాటింక్లైన్ కాలనీ లోసత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో నారాయణ సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీదలకు అమృత కలశాల రూపంలో నెలకు సరిపడే 16 రకాల వంట సామగ్రిని ముగ్గురికి పంపిణీ చేశారు. సమితి చేపడుతున్న ఈ సేవా కార్యక్రమం ప్రతినెలా నిరంతరం కొనసాగుతుండటం విశేషం. సమాజంలోని అర్హులైన కుటుంబాలకు అవసరమైన నిత్యావసర సరుకులను అందించి సహాయ సహకారాలు అందించడమే లక్ష ్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, అత్తులూరి సుబ్బారావు, లింగమూర్తి, అనంతుల రాజు, లక్షీ ్మనారాయణ, కిష్టయ్య, రాజా మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ను కలిసిన సర్పంచ్ తౌటం లక్ష్మి

చిట్యాల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :

చిట్యాల తహసిల్దార్ వసంతరావు ను స్థానిక సర్పంచ్ తవుటమ్ లక్షి ్మ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామంలో అపరిస్కృతంగా ఉన్న సమస్య లను పరిష్కరించాలని కోరారు. అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆమె వెంట వార్డు సభ్యుడు తౌటం నవీన్ ఉన్నారు.




## జనక్ ప్రసాద్ కు ఘన సన్మానం

రామగిరి ప్రభాతవార్త



కార్మిక రంగంలో చేసిన విశేష సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ అందుకున్న డా, బి. జనక్ ప్రసాద్ ను ఆర్ జి 1 !! ఆర్ జి3 ఏరియా ఐఎన్టీయూసీ ముఖ్య నాయకులు బుధవారం రాత్రి శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఐఎన్టియు సి సెక్రటరీ జనరల్‌గా మరియు రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌గా సమర్థవంతమైన సేవలు అందిస్తున్న డా. బి. జనక్ ప్రసాద్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం కావడం సింగరేణి బొగ్గుగని కార్మికులందరికీ గర్వకారణమని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాపలువురు మాట్లాడుతూ, దశాబ్దాలుగా కార్మిక రంగంలో ట్రేడ్ యూనియన్ నాయకుడిగా, శాశ్వత వేజ్ బోర్డు సభ్యుడిగా పనిచేస్తూ కార్మికుల హక్కుల పరిరక్షణకు మరియు వారి సంక్షేమానికి విశేష కృషి చేస్తున్న డా. బి. జనక్ ప్రసాద్ కు గౌరవ డాక్టరేట్ లభించడం ఐఎన్టీయూసీతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గుగని కార్మికులందరికీ గర్వించదగిన విషయమని తెలిపారు.కార్మికుల సమస్యలు, జీతభత్యాలు, సంక్షేమ పథకాలు మరియు కార్మిక చట్టాలపై అపారమైన అనుభవం కలిగిన డా. బి. జనక్ ప్రసాద్ ఈ గౌరవం లభించడం నిజమైన వ్యక్తికి తగిన గుర్తింపు దక్కినట్టేనని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, వైస్ ప్రెసిడెంట్ దాస్, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, ఆర్ జి వన్ వైస్ ప్రెసిడెంట్ సదానందం, ఆర్ జి త్రీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, జాయింట్ జనరల్ సెక్రటరీలు దేవులపల్లి రాజేందర్, బత్తుల పోచయ్య, సెంట్రల్ సెక్రటరీలు రామారావు, గడ్డం తిరుపతి యాదవ్, సాయి కృష్ణ, సంపత్ రెడ్డి, మంద రమేష్, సెంట్రల్ నాయకులు జక్కుల దామోదర్, పంజాల వెంకటేశ్వర్లు, కే ఎన్ చారీ,గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, ఆంజనేయులు, ఖాదర్ బాషా, వెంకటేష్, రమేష్, జనగామ రాజేశం, జబ్బర్, పాషా తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వృత్తి విద్యా శిక్షణతో విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు

**దర్యాపూర్ ఆదర్శ మోడల్ స్కూల్, కళాశాల**

**ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్**

ముత్తారం, ప్రభాతవార్త:

వృత్తి విద్యా ఆచరణాత్మక శిక్షణ ద్వారా విద్యార్థులు స్వశక్తితో ఆర్థికంగా స్థిరపడవచ్చుని ధర్యాపూర్ ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ అన్నారు. ముత్తారం మండలం ధర్యాపూర్ మోడల్ స్కూల్ ఇంటర్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వేసవి ఒకేషనల్ ఇంటర్న్షిప్ శిక్షణ తరగతులు మార్చి 30 నుండి ఏప్రిల్ 8 వరకు విజయవంతంగా నిర్వహించినట్లు సంతోష్ కుమార్ తెలిపారు. బ్యూటీ అండ్ వెల్నెస్, రిటైల్ మార్కెటింగ్ విభాగాలలో సుశిక్షి తులైన నిపుణులతో ఈ శిక్షణ ఇప్పించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఇంటర్ సర్టిఫికెట్ తో పాటు వృత్తి విద్యా సర్టిఫికెట్ కూడా పొందడం వల్ల వారికి భవిష్యత్తులో అరుదైన అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ శిక్షణ తరగతులను వృత్తి విద్యా అధ్యాపకులు రత్న గోలి, వెంకటరాజం ఎజ్జు పర్యవేక్షి ంచారని, మంథనిలోని మహాలక్షి ్మ బ్యూటీ పార్లర్‌కు చెందిన స్వప్న, ఆది శక్తి (ఏఎస్) మార్ట్ కు చెందిన రాజు విద్యార్థులకు మెళకువలు నేర్పించారని సంతోష్ కుమార్ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతమైందని, నవతరంలో స్వయం ఉపాధికి ఇవి ఎంతగానో తోడ్పడతాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ స్పష్టం చేశారు.

# గోదావరి జలాలతో ఎదురుగట్ల చెరువు కళకళ

### ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషికి గ్రామం కృతజ్ఞత

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**

వ్తేములవాడ రూరల్ మండలంలో ఎదురుగట్ల గ్రామంలోని చెరువుకు గోదావరి నది జలాలు చేరడంతో గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. చెరువు నిండుగా నీటితో కళకళలాడుతుండగా, గ్రామస్తులు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఈ సంతోషకర పరిస్థితి వెనుక ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరంతర శ్రమ, దూరదృష్టి ఉన్నాయని ప్రశంసించారు.గ్రామీణాభివృద్ధి, రైతుల సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న చిత్తశుద్ధి వల్లే ఈరోజు ఎదురుగట్ల చెరువు నిండుగా నీటితో కళకళలాడుతోందని పేర్కొన్నారు. గోదావరి జలాల రాకతో సాగునీటి సమస్యలు తీరడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. చెరువు నిండి ఉండటం వల్ల భూగర్భ జలాలు పెరిగి, పంటల సాగుకు మరింత అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోయినేని కరుణాకర్, గ్రామ సర్పంచ్ కడారి తిరుపతి సంధ్య, అడ్డిక శ్రీనివాసరెడ్డి, జైపాల్ రెడ్డి, పొన్నం మల్లేశం, నేదూరి నరసయ్య, పాలకుర్తి శంకరయ్య, రోమాల ప్రవీణ్, వంగపల్లి మల్లేశం, గంగారెడ్డి, భూమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ప్రకాష్, రామస్వామి, బాలయ్య, కిషన్, నాగేందర్, నాగరాజు, కొమురయ్య తదితర కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, రైతులు పాల్గొన్నారు.

# విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్న ప్రజా ప్రభుత్వం

### జూన్ నుండి ఇందిరమ్మ ఆత్మీయ బరోసా అమలు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**చందుర్తి ప్రభాతవార్త** ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ద్యేయమని,ప్రజా ప్రభుత్వంలో విద్య,వైద్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. గురువారం చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 18 లక్షల 47 వేల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించారు.. అనంతరం 99 మంది లబ్ధిదారులకు 32 లక్షల 45 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో ఒక వైపు సంక్షేమం మరో వైపు అభివృద్ధి రెండు సమాంతరంగా జరుగుతున్నాయని అన్నారు.. ప్రజా పథం ఇందిరమ్మ గ్రామ సభ మల్యాల గ్రామంలో నిర్వహించి ఆనాడు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్, రాజశేఖర్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా 1737 కోట్లు నిధులు మంజూరు చేశారని అన్నారు.. వారి హయంలో రుద్రంగి నాగారం చెరువు, మర్రిపల్లి



ప్రాజెక్ట్,చందుర్తి ప్రాజెక్ట్ ఆనాడే పూర్తి చేశాం అన్నారు... కానీ గత పది సంవత్సరాలలో వేములవాడ ప్రాంతంలో ఒక్క ప్రాజెక్ట్ కూడా పూర్తి చేయలేదని విమర్శించారు..ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తో ఉన్నా అనుబంధంతో మండలంలో చందుర్తి, రుద్రంగి గ్రామాల్లో రెండు జూని యర్ కళాశాలలను మంజూరు చేసినట్లు తెలిపారు..విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు సర్వీసులుకళాశాలకు రామన్నపేట, సనుగుల నుండి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం కళాశాల వరకు పొడిగించాలని విప్ ను అధ్యాపకులు కోరగా వెంటనే ఆర్టీసీ డిపో మేనేజర్ తో విప్ మాట్లాడి రామన్నపేట వరకు వచ్చే బస్సు చందుర్తి వరకు సనుగుల వేములవాడ బస్సు విద్యార్థులకు ఉపయోగపడేలా చందుర్తి ప్రభుత్వ కళాశాల వరకు పొడిగించాలని సూచించారు..గత ప్రభుత్వం విద్యను నిరక్ష్యం చేసిందని తెలిపారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రతి ఒక్క విద్యార్థికి ఒకే మెనూ ఉండేలా డైట్ ప్లాన్ అమలు చేశారని అలాగే డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచారని తెలిపారు..ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భూపతి, ఎంపీడీ రాధ మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంంటి రామస్వామి సర్పంచులు పులి సత్యం, కటకం మల్లేశం,బొజ్జ మల్లేశం, దేవరాజు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే రేషన్..

-ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన గ్రామసర్పంచ్

-హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

**కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:**

రెండు కిలోమీటర్లు కాలినడకన వెల్లి రేషన్ తెచ్చుకునే పరిస్థితికి చెక్ పెట్టారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో ఊరి వద్దకే రేషన్ తీసుకువస్తానని మాట ఇచ్చి గెలుపొందాక మాటను నిలబెట్టుకున్నాడు. మండలంలోని నిజామాబాద్ గ్రామానికి అనుబంధ గ్రామమైన చందనగర్ కు సర్పంచ్ సింగం శ్రీహరి రేషన్ బియ్యం తీసుకువెళ్లి అక్కడనే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సింగం శ్రీహరి మాట్లాడుతూ కొన్నేళ్లుగా నిజామాబాదుకు వచ్చి రేషన్ బియ్యంను తీసుకువెళ్లే పరిస్థితి ఉండేది అన్నారు. వారి



సమస్యను పరిష్కరించేందుకు స్థానిక డీలర్ లను తీసుకువచ్చి చాంద్ నగర్ లో వినియోగదారులకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఊరిలోనే బియ్యం పంపిణీ చేసేలా చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గానికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ ఉపసర్పంచ్ లంబరాజు, ఏఎంసి వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, వార్డ్ మెంబర్లు తాళ్లపల్లి మధు. ఈర్ల పరుశరాములు,రేషన్ షాప్ డీలర్స్ రామచంద్రం, జంగిలి భాగ్యలు ఉన్నారు.

# గ్రామానికి గర్వకారణం రాష్ట్రస్థాయి అథ్లెట్ నిశాంత్

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**

వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లె గ్రామానికి చెందిన యువ అథ్లెట్ రొండి నిశాంత్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికై గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. ప్రస్తుతం బోయిన్‌పల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న నిశాంత్, ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ఈ అరుదైన అవకాశాన్ని సొంతం చేసుకున్నాడు. ఈ నెల 11న హనుమకొండలో జరిగే అథ్లెటిక్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఆయన పాల్గొననున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గంజి విశ్వనాథం తెలిపారు.గంగాధర మండలం మధురానగర్‌లోని పాఠశాల ప్రాంగణంలో నిశాంత్‌కు ఉపాధ్యాయ బృందం ఘన సన్మానం నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, నిశాంత్ పట్టుదల, క్రమశిక్షణ, క్రీడా నైపుణ్యం ఇతర విద్యార్థులకు ఆదర్శమని కొనియాడారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ చాటుకుని ఫెడరేషన్ కప్ సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు జి. నరేష్, ఉపాధ్యాయులు బి. రాజు తదితరులు నిశాంత్‌ను అభినందిస్తూ, గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. నాగయ్యపల్లె గ్రామ సర్పంచ్ మల్లేశం, ఉపసర్పంచ్ వినోద్, గ్రామస్తులు, స్నేహితులు నిశాంత్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామ యువతకు నిశాంత్ ఒక ప్రేరణగా నిలుస్తున్నాడు.



వేములవాడ వార్త

# కెసిఆర్ కప్ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రభాతవార్త కోనరావుపేట:**



కెసిఆర్ కప్ క్రీడా పోటీలను ఈ నెల 11న కొనరావుపేట మండల కేంద్రంలో నిర్వహిస్తా మని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్యాల దేవయ్య అన్నారు గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కప్ క్రికెట్ క్రీడా పోటీలను మండల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని నైపుణ్యం వహించిన జట్టుకు మొదటి బహుమతి 50 వేలుఅందజేయబడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలోసెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి నాయకులు వంశీ కృష్ణారావు మందాల శ్రీనివాస్ ప్రభాకర్ రావు మహేష్,భూమిరెడ్డి శివతేజ రావు. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ఇన్‌ఛార్జి ఈవోను కలిసిన కరీంనగర్ టీఎన్జీవో అధ్యక్షుడు

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ ఇన్‌ఛార్జి ఈవో ఎస్.అంజనా రెడ్డిని కరీంనగర్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కరీంనగర్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఇన్‌ఛార్జి ఈవో ఎస్.అంజనారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, టీఎన్జీవో డైరీని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ యూనియన్ నాయకులు కూరగాయల శ్రీనివాస్, శివ, సాయి, వంశీ, మోహన్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

**చందుర్తి,ప్రభాతవార్త:**

చందుర్తి మండల కేంద్రంలో ముదిరాజుల కుల సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ బోనాల పండుగ ఉత్సవాల్లో భాగంగా గురువారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు డప్పు చప్పుళ్ల మధ్య బోనంతో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పిల్ల పాపలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు స్వయం ఉపాధి

### 22 వస్తువుల తయారీతో పాటు విక్రయాలు

### వ్యాపార భాగస్వాములుగా మహిళ గ్రూపులు

మంథని ప్రభాతవార్త:





ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మంథని మహాలక్ష్మి పట్టణ సమైక్య ఆధ్వర్యంలో స్వయం ఉపాదిలో భాగంగా 22 రకాల వస్తువులను తయారు చేసి విక్రయాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఆవు పేడతో తయారు చేసే వస్తువులతో పాటు ధూప్ స్టిక్‌లు మొదలైన గృహోపకరణాలు మహిళా సంఘాల ద్వారా మంథని పట్టణంలో మహిళలు స్వయం ఉపాధి లాగా తయారు చేస్తున్నారు. మెప్మా సి ఓ లావణ్య ఆధ్వర్యంలో పట్టణ మహిళా సంఘాల సభ్యులను స్వయం ఉపాధి చేసుకునే విధంగా మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించడంతో పాటు వారికి శిక్షణ సైతం ఇప్పించారు. దీనిలో భాగంగా మంథని మహాలక్ష్మి పట్టణ సమైక్య ఆధ్వర్యంలో 22 రకాల గృహప కరణాలను తయారు చేస్తున్నారు. వీటిలో ధూప్ స్టిక్స్, సాంబ్రాణి కప్స్, దూప్ కాయిన్స్, ఆవు పిడకలు, అలోవెరా సబ్బులు, అగరు బత్తులు, కుంకుమ, ముల్తానీ మట్టి, ఫోన్ చిప్స్, హోమంలో వేసే బిస్కెట్స్ , షుగర్ వ్యాధిని కంట్రోల్ చేసే పిడకలు, శ్రీ చక్ర, శ్రీవారి పాదాలు, విభూతి, దీపాలు, జపమాల మొదలైనవి తయారు చేసే విధంగా మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ ఇచ్చారు. వీటిని స్వయం ఉపాధి కింద మహిళా సంఘాల వారు తయారు చేస్తూ విక్రయాలు చేసే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు. మహిళా సంఘాలు పొదుపు తో పాటు ఉపాధిని సైతం ఏర్పాటు చేసుకోవడంతో రానున్న రోజుల్లో మహిళా సంఘాలు మరింత ఆర్థిక పరిపుష్టిని సాధిస్తుంది.

### పుష్కరాల నాటికి పూర్తిస్థాయిలో వ్యాపార అభివృద్ధి చేస్తాం

### మెప్మా సిఓ లావణ్య

వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాల నాటికి మహిళా సంఘాల ద్వారా తయారు చేస్తున్న 22 రకాల వస్తువులను పూర్తిస్థాయిలో వ్యాపార అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసు కుంటున్నామని మంథని మున్సిపల్ మెప్మా సి ఓ లావణ్య తెలిపారు. సహజ సిద్ధంగా తయారు చేసిన వివిధ రకాల వస్తువులు ఆవుపేడతో పాటు పువ్వులు, సుగంధ ద్రవ్యాలతో తయారుచేసిన వస్తువులను స్టాల్స్ ద్వారా విక్రయించడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేసుకుంటున్నామని ఆమె తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి మహిళా సంఘాల సభ్యులను మరింత ఎక్కువగా స్వయం ఉపాధి మార్గంలోకి తీసుకువచ్చి వీటిని తయారు చేసే విధంగా చూస్తామన్నారు. మంథని తో పాటు కాళేశ్వరం గోదావరి తీరంలో ఈ స్టాల్స్ ను ఏర్పాటు చేసి భక్తులకు అందించే విధంగా చూస్తామన్నారు.

# మంథని వార్త



## ఐఎన్టీయూసీ ఆర్ జి3 ఏరియా కో ఆర్డినేటర్‌గా పివి గౌడ్

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి ఆర్ జి 3 ఏరియా ఐఎన్టియుసి కోఆర్డినేటర్ గా పంజాల వెంకటేశ్వర్లు గౌడ్‌ను ఆ సంఘం సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పివి గౌడ్ మాట్లాడుతూ, నాపై నమ్మకంతో నన్ను కోఆర్డినేటర్ గా నియమించడం పట్ల ఐఎన్ టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కు, అదేవిధంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, అలాగే టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుకు, ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు ధర్మపురి, అసంఘటిత కార్మిక సంఘం నాయకులు వడ్డేపల్లి దాసు, నాయకులు కృష్ణ, రమేష్ గౌడ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ లేని మండలంగా ముత్తారంను తీర్చిదిద్దుతాం

### బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో అధికారుల ఉద్ఘాటన

ముత్తారం, ప్రభాతవార్త:



బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ లేని మండలంగా ముత్తారంను తీర్చిదిద్దుతామని ముత్తారం మండల బాలల పరిరక్షణ కమిటీ పేర్కొంది. గురువారం ముత్తారం రైతు వేదికలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముత్తారం మండల బాలల పరిరక్షణ కమిటీ ఎన్నుకున్నారు. ముత్తారం మండలంలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థను వేళ్లతో సహా నిర్మూలించడమే లక్ష్యంగా మండల బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసినట్లు అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేష్, సీడీపీఓ పుష్పలత, ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా బాలల అక్రమ రవాణా, వేధింపులు జరిగితే గ్రామస్థాయి అధికారులు వెంటనే స్పందించి గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. బడి మానేసిన పిల్లలను గుర్తించి వారిని మళ్ళీ పాఠశాల బాట పట్టించాలని, అనాథ పిల్లలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సూచించారు. సేఫ్ సరెండర్ అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, బాలల భద్రత కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఆఫీసర్ కనకరాజు, డాక్టర్ అమరేందర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్, సర్పంచులు పోతిపెద్ది కవిత, సుధాటి రవీందర్ రావు, మెంగని సమత, రాపెల్లి రాజయ్య, ఊట్ల చరణ్, చొప్పరి సంపత్, కృష్ణవేణి, అన్నపూర్ణ, రాజేశ్వరి, పంచాయతీ సెక్రెటరీలు, డీసీపీయూ ప్రతినిధులు హరీష్, శ్యామల, శ్రావణ్, వేర్ ఆర్ ఇండియన్స్ చిల్డ్రన్ ప్రతినిధి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.ఐ.వి అంటువ్యాధి కాదు.. అవగాహనతోనే నిర్మూలన సాధ్యం

### ముత్తారం వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు

### ముత్తారంలో అవగాహన ర్యాలీ




**ముత్తారం, ప్రభాతవార్త:** హెచ్.ఐ.వి అంటువ్యాధి కాదు.. అవగాహనతోనే నిర్మూలన సాధ్యమని ముత్తారం వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 199 డేస్ ప్రోగ్రాంలో భాగంగా ముత్తారం మండల కేంద్రంతో పాటు మచ్చుపేట, ఖమ్మంపల్లి సబ్ సెంటర్లలో హెచ్.ఐ.వి ఎయిడ్స్ మీద విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీలు తీశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. హెచ్.ఐ.వి అనేది గాలి ద్వారా వచ్చే అంటువ్యాధి కాదని, ఇది కేవలం అంటించుకునే వ్యాధి మాత్రమేనని, దీనిపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు హెచ్.ఐ.వి పరీక్షలతో పాటు నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ ప్రోగ్రాం కింద బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎండాకాలం నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీజనల్ వ్యాధుల నివారణ మరియు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి ఓఆరఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లలితారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ సయ్యద్, స్టాఫ్ నర్స్ రవళి, పల్లె దవాఖాన ఇన్చార్జులు దీప్తి, లావణ్య మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మంథనిలో వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని పట్టణంలో పాత పెట్రోల్ బంక్ వద్ద గురువారం రాత్రి పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను ఏఎస్ఐ మల్ల య్య ఆధ్వర్యంలో చేప ట్టారు. ఈ సందర్భంగా వాహనదారులను ఆపి అవసరమైన పత్రాలు పరిశీలిస్తూ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మల్లయ్య మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణాలను రక్షించడంలో కీలకమని తెలిపారు. అలాగే మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయనతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన సర్పంచ్

**రామగిరి ప్రభాతవార్త:** రామగిరి మండలం ముస్యాల గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను గురువారం గ్రామ సర్పంచ్ సుంకరీ మహేందర్ పరిశీలించారు. ముఖ్యంగా పని స్థలాలలో కూలీలకు ఎండ వేడి తగల కుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. అనంతరం ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆశ నిషాత్, ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్ ఉన్నారు.



## సర్పంచ్ వినతి పత్రానికి స్పందించిన సింగరేణి అధికారులు

మంథని రూరల్ ప్రభాతవార్త ;



దుబ్బపల్లి గ్రామ సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు, చిల్లపల్లి గ్రామ సర్పంచ్ గోపు సంతోష్ ల వినతి పత్రానికి సింగరేణి అధికారులు స్పందించారు. గురువారం మంథని మండలం దుబ్బపల్లి, చిల్లపల్లి గ్రామాలను సింగరేణి అధికారులు సందర్శించారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాలలో ఉపాధి పథకం ఏర్పాటు చేస్తామని సింగరేణి అధికారులు తెలియజేశారు. జిఎం లలిత కుమార్ ఆదేశాల మేరకు ఫారెస్ట్రీ డిజిఎం బానోతు కర్ణ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులు గ్రామంలో సందర్శించి ప్రజలకు ఉపాధి కల్పించే కార్యక్రమాల పట్ల ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. వినతి పత్రం స్పందించి గ్రామానికి వచ్చిన సింగరేణి అధికారులను సర్పంచులు, గ్రామస్తులు ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా సింగరేణి అధికారులు మాట్లాడుతూ గ్రామ ప్రజలు పర్యావరణ రక్షించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగం అవ్వాలని తెలిపారు. గ్రామస్తుల ఉపాధి చర్యలకు సింగరేణి అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుడుదుల రవి, నరేష్ రావు, గ్రామస్తులు, సింగరేణి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత కాలంలో ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక అమలు చేయాలి

### నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్

**వెల్గటూర్ ప్రభాతవార్త :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్ణీత కాలంలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు గురువారం జగిత్యాల జిల్లాలోని వెల్గటూర్ మండలంలోని స్తంభంపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పూర్తిస్థాయిలో రౌండింగ్ చేయాలని అన్నారు , తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయలు అందజేస్తుందని తెలిపారు , ఇటుక కంకర బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు , ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వాటిని సత్వరమే వేగవంతంగా పూర్తి చేయాలని అధికారుల ను ఆదేశించారు.గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిమాణం కలిగి ఉండాలని లబ్ధిదారులకు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావలసిన మేస్త్రీలు కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని



వారికి సూచనలు చేశారు , ఆర్థికపరమైన సమస్యలు ఉంటే ఐకెపి సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలని అన్నారు దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు, అనంతరం పలుమార్కింగ్ బేస్మెంట్ స్లాబ్ లెవల్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి ఇండ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ శేఖర్ హౌసింగ్ పీడీ ప్రసాద్ ఎంపీడీవో వెంకట ప్రసాద్ స్థానిక సర్పంచ్ జానీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు త్వరితగతిన పూర్తి చేయాలి

### జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాజ గౌడ్

**పెగడపల్లి, ప్రభాతవార్త:**ఇందిరమ్మ ఇల్లు త్వరితగతిన పూర్తి చేసి జూన్ నెల రెండో తేదీలోపు గృహప్రవేశాలు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ రాజ గౌడ్ సూచించారు. మండలంలోని వెంగలాయిపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది తో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ రాజ గౌడు మాట్లాడుతూ ఇది వరకే మంజూరి అయినటువంటి ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి జూన్ 2వ తేదీ లోపు గృహ ప్రవేశాలు జరిగేలా చూడాలని, రాబోయే వేసవికాలం దృష్ట్యా తాగునీరు సమస్య



లేకుండా చూడాలని ,ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా కొత్త పనులకు అనుమతి మరియు ఎక్కువ మంది కూలీలకు ఉపాధి కల్పించేల చర్యలు చేపట్టాలనీ ,ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండాలని శానిటేషన్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి, వెంగలాయిపేట గ్రామ సర్పంచ్ మోకినపల్లి గోపాల్, కార్యదర్శి కిరణ్ కుమార్, ఈజీఎస్ సిబ్బంది, కార్యదర్శు లు తదితరులు పాల్గొన్నారు.

## విదేశాల్లో ఉపాధి అవకాశాలు మైనారిటీ యువత వినియోగించుకోవాలి: ఎంపీడీవో

**గొల్లపల్లి, ప్రభాతవార్త :ఏప్రిల్ 9:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో టామ్‌కామ్ ద్వారా విదేశాల్లో ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని మండల అభివృద్ధి అధికారి రవీందర్ రావు ఒక పత్రిక ప్రకటన లో తెలిపారు. ఈ అవకాశాలను మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.టామ్‌కామ్ ఆధ్వర్యంలో ఆస్ట్రేలియా, జర్మనీ, ఒమన్, యూఏఈ (దోహా, ఖతర్) వంటి దేశాల్లోని వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు నియామక ప్రక్రియ కొనసాగుతోందని ఎంపీడీవో వెల్లడించారు. అర్హతలు కలిగిన యువత ఈ అవకాశాలను ఉపయోగించుకొని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా (దిజు)ను మెయిల్ ఐ డి కి పంపించాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం అధికారిక టామ్ కాం వెబ్‌సైట్ ను సందర్శించవచ్చని పేర్కొన్నారు.అలాగే ఎలాంటి సందేహాలు ఉన్నా 8919047600, 9440051452, 9440049937, 9440048590 హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.నిరుద్యోగ యువత ఈ అవకాశాలను వినియోగించుకొని మంచి భవిష్యత్తు సాధించాలని అధికారులు ఆకాంక్షి ంచారు.

## వరి పంట తెగుళ్ల నివారణ పట్ల రైతులకు అవగాహన

**ధర్మపురి,ప్రభాతవార్త:**



ధర్మపురి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు వరి తెగుళ్ల నివారణ పట్ల స్థానిక వ్యవసాయ అధికారులు గురువారం అవగాహన కల్పించారు.స్థానిక వ్యవసాయ అధికారి రాజకుమార్ మండలంలోని వివిధ గ్రామాల్లో గల పంట పొలాలను రైతులతో కలిసి సందర్శించారు. వరి పంటలో కాండం తొలుచు పురుగు, మెడ విరుపు తెగులు ఉన్నట్లు గమనించడంతో వాటి నివారణ కోసం అవసరమయ్యే పురుగుమందుల వివరాలతో పాటు వాటిని ఎలా వాడాలో రైతులకు వివరించారు. ఆయన వెంట ఏ ఈ ఓ సమత ఉన్నారు.

## ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె. రంగా రెడ్డి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలను పురస్కరించుకుని జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె. రంగా రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం పెద్దపల్లిలో జె. రంగా రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 11వ తేదీన జిల్లా కేంద్రంలో పూలే జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 11న ఉదయం 1030 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ వేడుకలు ప్రారంభమవుతాయని జె. రంగా రెడ్డి పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులతో పాటు వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు తరలివచ్చి జయంతిని విజయవంతం చేయాలని జె. రంగా రెడ్డి సూచించారు. సమాజ శ్రేయస్సు కోసం పూలే చేసిన కృషిని కొనియాడుతూ నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జె. రంగా రెడ్డి ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

## మాజీ మంత్రి కేటీఆర్ పర్యటనలో అపశృతి తోపులాట

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



బిఆర్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాల పర్యటనలో భారీగా జరిగిన తోపులాటలో సాయి తీవ్రంగా గాయపడ్డాడు వెంటనే ఆయనను స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి జగిత్యాలలోని ఆస్పత్రికి వెళ్లి బాధితుడు సాయిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గాయపడిన సాయికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ధర్మపురి వార్త

## జనగణన ప్రక్రియను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



**వెల్గటూర్ ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో జనగణన పనులను గురువారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు , కార్యాలయంలో కొనసాగుతున్న జన గణన ప్రక్రియపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు , జన గణన పనుల పురోగతిని సమీక్షించిన ప్రతి వివరాన్ని కచ్చితంగా నమోదు చేయాలని ఎటువంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా పనులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు , ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాల ప్రకారం సమాచార సేకరణ జరగాలని అన్నారు అలాగే జన గణన ప్రక్రియను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేసే లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు, ఫీల్డ్ స్థాయిలో సేకరించే సమాచారం సమగ్రంగా ఉండేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు , ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శేఖర్ సంబంధిత శాఖల అధికారులు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు,

## అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం,అన్నప్రాసన

**గొల్లపల్లి, ప్రభాతవార్త:**



మండలం లోని ఇబ్రాహీం నగర్ సెక్టార్ పరిధిలోని బొంకూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల బరువులు తూకం వేసే కార్యక్రమంతో పాటు బాలింతలకు శ్రీమంతం, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ జ్యోతి మాట్లాడుతూ ప్రతి నెల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి తీసుకువచ్చి బరువులు తూకం చేయించడంతో పాటు బాలామృతం పొందాలన్నారు.తల్లులకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్యం, పోషణపై తల్లులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముల్కాల శిరీష శ్రీనివాస్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరమ్మ, లక్షి ్మ ఆయా, పిల్లలు మరియు వారి తల్లులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు

**వెల్గటూర్ ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ వెల్గటూర్ మండలంలోని మొక్కట్రావుపేట గ్రామంలో పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది , 61 ఆవులు ఎడ్లు , 52 గేదెలు లకు ఉచితంగా గాలికొంటు నివారణ టీకాలు వేయడం జరిగింది , ఈ కార్యక్రమంలో మొక్కట్రావుపేట గ్రామ సర్పంచ్ కుశ లక్ష ్మణ్ పశువైద్యాధికారిని డాక్టర్ పి శ్రీ ప్రియ , కే సంధ్య , ఏ నాగరాజ్ ,నారాయణ చంద్రయ్య రైతులు బుద్ధి తిరుపతి రామయ్య తదితరులు పాల్గొన్నారు,



# అవినీతికి అడ్డాగా అంతర్గాం తహశీల్దార్ కార్యాలయం

◆మరోసారి లంచం కేసులో ఆర్ఐ

◆భూమి పనులకే మామూళ్ళ వలయం

◆గత కేసులతో అవినీతి బహిర్గతం

◆వ్యవస్థపై ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహం




**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం మండల తహశీల్దార్ కార్యాలయం మరోసారి అవినీతి ఆరోపణలతో వార్తల్లోకి వచ్చింది. ప్రజలకు సేవలు అందించాల్సిన రెవెన్యూ విభాగం కొంతమంది అధికారుల చేతుల్లో మామూల్ల కేంద్రంగా మారిందనే విమర్శలు బలపడుతున్నాయి. తాజాగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిపోవడంతో కార్యాలయంపై మరోసారి నెగెటివ్ దృష్టి పడింది. వరుస ఘటనలు స్థానిక ప్రజల్లో అసహనం పెంచుతున్నాయి. రాయదండి గ్రామానికి చెందిన రైతు వెంకటస్వామి తన భూమికి సంబంధించిన రికార్డుల సవరణ కోసం నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడు. 'భూ భారతి యాక్ట్ 2025' కింద ఫీల్డ్ ఎంక్వైరీ నిర్వహించి నివేదిక సమర్పించాల్సి ఉండగా, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సెదంక శ్రీమాన్ రూ.10,000 లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. అధికారుల నిరక్ష్యంతో విసిగిపోయిన రైతు చివరికి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ నేతృత్వంలో అధికారులు పథకం ప్రకారం దాడి నిర్వహించి, గురువారం నగదు స్వీకరిస్తున్న సమయంలో శ్రీమాన్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడి చేతులపై రసాయన పరీక్షలు నిర్వహించి ఆధారాలు సేకరించారు. ఈ ఘటనతో అంతర్గాం తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సాధారణంగా ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన స్థాయిలో ఉన్న అధికారులు ఇలాంటి అవినీతి చర్యలకు పాల్పడడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా రైతులకు సంబంధించిన భూమి వ్యవహారాల్లో ఆలస్యం చేసి, లంచాలు తీసుకునే దుస్థితి నెలకొన్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతర్గాం కార్యాలయానికి ఇది కొత్త విషయం కాదు. గతంలోనూ ఇక్కడ వరుసగా అవినీతి కేసులు నమోదవడం గమనార్హం. 2024 నవంబర్ 19న ఇసుక రవాణా కేసులో సీజ్ చేసిన ట్రాక్టర్‌ను విడిపించేందుకు తహశీల్దార్ వి.రమేష్, ఆర్ఐ ఇ.శ్రీధర్‌లు రూ.12 వేల లంచం డిమాండ్ చేసి ఏసీబీకి చిక్కారు. అప్పట్లో ఆర్ఐ శ్రీధర్ అధికారులు రావడంతో డబ్బులను పారేసి తప్పించుకోవడానికి ప్రయత్నించినా, ఏసీబీ అధికారులు ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇక 2022 మే 23న తహశీల్దార్ పెరుమాళ్ల సంపత్, గిర్దావర్ అజీముద్దీన్, ప్రైవేట్ అసిస్టెంట్ లింగస్వామి కలిసి ఒక రిటైర్డ్ ఎన్టీపీసీ ఉద్యోగి భూమి సరిహద్దుల నిర్ణయం కోసం మొత్తం రూ.2 లక్షల లంచం డిమాండ్ చేసి, అందులో భాగంగా రూ.1 లక్ష తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు చిక్కారు. ఈ ఘటన అప్పట్లో జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వరుసగా అధికారులు మారినా, అవినీతి తీరు మాత్రం మారడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. భూముల సరిహద్దులు, వారసత్వ మార్పులు, మ్యుటేషన్లు వంటి కీలక పనుల కోసం రైతులను కార్యాలయం చుట్టూ తిప్పుతూ కొంతమంది అధికారులు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అవుట్‌సోర్సింగ్ సిబ్బంది, ప్రైవేట్ వ్యక్తుల ద్వారా కూడా బేరసారాలు జరుగుతున్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం పారదర్శకత కోసం చట్టాలు తీసుకొస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు లోపించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తాజా ఘటనలో నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. కార్యాలయంలోని పాత ఫైళ్లను, రికార్డులను కూడా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే భయపడకుండా ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. వరుసగా జరుగుతున్న ఏసీబీ దాడులతో జిల్లాలోని ఇతర కార్యాలయాల్లోనూ అప్రమత్తత పెరిగినప్పటికీ, అంతర్గాం రెవెన్యూ కార్యాలయంలో అవినీతి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ మరింత బలపడుతోంది.

# జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఇక్కడ అడుగు పెడితే అక్కడ బుగ్గే

## ◗నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

**కోరుట్ల, ప్రభాతవార్త :**

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఐరెన్ లెగ్ శాస్త్రి అని, ఆయన ఎక్కడ ఆడుగు పెడితే అక్కడ బుగ్గేనని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. కోరుట్ల పట్టణంలోని ఆపార్టీ రాష్ట్ర నాయకులు అనూప్ రావు నివాసంలో గురువారం ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే కాంగ్రెస్ లోకి పోలేదు అంటాడు పోయిండు...అప్పుడు బోగ శ్రావణిని పార్టీ నుంచి వెళ్లగొట్టిండు, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి పెద్ద మనిషి జీవన్ రెడ్డి ఇంటి పార్టీలో చిచ్చుపెట్టి పార్టీ నుంచి వెళ్లగొట్టడన్నారు. జీవన్ రెడ్డిని బిజెపి పార్టీలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేశాం, కానీ ఆయన నుంచి రెస్పాన్స్ రాలేదని, జీవన్ రెడ్డి తనకు అప్తులని, బిఆర్ఎస్ లోకి వెళ్తున్న జీవన్ రెడ్డికి గుడ్ లక్ టూ హిమ్ అంటూ విషెష్ తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అవగాహన లేకుండా పసుపు బోర్డుపై మాట్లాడుతున్నాడని, సంజయ్ కు ప్రెస్టేషన్ ఎక్కువై మాట్లాడుతున్నాడని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా 80 శాతం పసుపు పంట ఇండియాలో సాగు అవుతుందని, పసుపు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసమే పసుపు బోర్డు ఏర్పాటు చేశామని, ప్రస్తుతం పసుపు ధర రూ. 16500 పలుకుతుందన్నారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్తో కలిసి పని చేస్తున్నానని చెప్పుకొనే జగిత్యాల ఎమ్మెల్యే కేంద్రీయ విద్యాలయానికి స్థలాన్ని ఇప్పించడం చేతగావడం లేదన్నారు. కేంద్రీయ విద్యాలయం ఇప్పటికే నిజామాబాద్, బోధన్ లో ఏర్పాటు చేశామని, అక్కడ క్లాసులు కూడా నడుస్తున్నాయని తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే తన అభివృద్ధి, వియ్యంకుడికి బిల్లులు ఇప్పించేందుకే పార్టీ మారాడని



ఆరోపించారు. తెలంగాణ తీసుకు వచ్చిన మహోన్నత వ్యక్తిగా కేసీఆర్ పై తనకు ఆపారమైన గౌరవం ఉందని, రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకొని ఉచిత పథకాలు అమలు చేయాలని, అప్పులు తెచ్చి కాదని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అప్పులకు రెట్టింపుగా రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత లక్ష కోట్ల అప్పులు పెరిగాయని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి హయంలో ఆరోగ్యశ్రీ పథకంతో పేదలకు ఉచిత వైద్యం అందించారని, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాలు తీసుకువచ్చాడని కొనియాడారు. కల్వకుంట్ల కవిత రేవంత్ రెడ్డి స్పాన్సర్ అని బీజేపీని అణగదొక్కేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలు ఫలించవని, ఎస్టీ విద్యార్థులకు అందాల్సిన రూ.206 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఆలసత్వంతో కేంద్రానికి రిటర్న్ అయ్యాయని తెలిపారు. కోరుట్ల, మెట్ పల్లి ప్రాంత ప్రజల అభీష్టం మేరకు ముంబాయి రైలు నడుపుతున్నామని, ప్రజలు రైలును వినియోగించుకోకుండా బస్సుల్లో వెళ్లడం సరికాదన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు నాయకులు డాక్టర్ అనూప్ రావు, రుద్ర శ్రీనివాస్, తిరుమల వాసు, కస్తూరి లక్షీ మ్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ పైపులైన్ పనులను వేగవంతం చేయాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించి గ్యాస్ పైపులైన్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు జె. అరుణ శ్రీ, డి. వేణు, డిసిపి రాంరెడ్డిలతో కలిసి కోయ శ్రీ హర్ష గ్యాస్ సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ సరఫరా పర్యవేక్షణ కోసం జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా, అడిషనల్ కలెక్టర్ వైస్ ఛైర్మన్‌గా ఉండే ఈ కమిటీలో అటవీ శాఖ, ఎన్.హెచ్.ఏ.ఐ, మున్సిపల్, పోలీస్ మరియు ఐఒసిఎల్ కు చెందిన 14 మంది సభ్యులు ఉంటారని కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. ఐఒసిఎల్ చేపట్టిన గ్యాస్ ప్రాజెక్ట్ ద్వారా పెద్దపల్లి సహా నాలుగు జిల్లాల్లో సి.ఎన్.జి స్టేషన్లు, గృహ మరియు పారిశ్రామిక కనెక్షన్లు ఇస్తున్నట్లు తెలిపారు. రామగుండం నుంచి కరీంనగర్ వరకు సాగే 50 కిలోమీటర్ల పైపులైన్ పనులలో మిగిలి ఉన్న 30 కిలోమీటర్లను త్వరగా పూర్తి చేయాలని కోయ శ్రీ హర్ష సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ నరేందర్, ఈఈ ఆర్ అండ్ బి బావ్ సింగ్, జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, మనోహర్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మను.. అవమానించారు

✸మహిళ సంఘాల ఆగ్రహం

✸ప్రైవేట్ ఫైనాన్సర్‌లను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి

✸సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న అవమానకర ఘటన

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



సృష్టిలో.. అమ్మ ఎవరికైన అమ్మే.. ఈ అవనిలో అమ్మ లేనిదే.. ఏదియు లేదు అనేది నగ్న సత్యం.. అలాంటిది ప్రతి వ్యక్తి దైనందిన జీవితంలో స్త్రీ అయిన, పురుషుడైన తప్పనిసరి పరిస్థి తుల్లో ప్రభుత్వ, ప్రైవేట్, ఇతరత్ర అప్పులు అవస రాల నిమిత్తం అందరూ ఏదో ఒక సమయంలో అప్పులు చేస్తూం టారు.. చెల్లి స్తూంటారు. అలాంటి సంఘట నల్లో తప్పిదాలు జరిగిన.. మో సాలు జరిగిన, మరేదైన జరిగిన స్థానికంగా గ్రామాలలో పంచాయితీ పాలకవర్గాలు ఉన్నాయి. అక్కడి నుండి గీత దాటితే రక్షణ కల్పించే పోలీస్ స్టేషన్‌లు ఉన్నాయి. న్యాయం చేకూర్చే కోర్టులు ఉన్నాయి. అలాంటిది చట్టాన్ని చేతిలోకి తీసుకుని అమ్మను.. అవమానించిన దురదృష్టకర సంఘటన గురువారం సామాజిక మాద్యమాల్లో చక్కర్లు కొడుతుండడంతో కరీంనగర్ పాత జిల్లా పరిధిలో మహిళ సంఘాలు దుమ్మెత్తిపోస్తున్నాయి. ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో మహిళలకు అడుగడుగున అవమానాలు జరుగుతున్నాయని, మహిళా సాధికారత అంటున్నారు.. మహిళలు సగభాగం అంటున్నారు.. అవి ఎక్కడ కనిపించకున్న సభ్యసమాజం సిగ్గుపడేవిధంగా ఇలాంటి సంఘటనే రాష్ట్ర రాజదానికి సమీపంలో ఉన్న సంఘారెడ్డి జిల్లాలో జరగరాని దారుణం జరిగిపోయింది. అప్పు తీర్చలేదని అంగన్వాడీ టీచర్‌ను చెట్టుకు కట్టేసి ప్రైవేట్ ఫైనాన్సర్‌లు అవమానించిన సంఘటన యావత్తు మహిళలోకం కన్నీరు కారుస్తుంది. పూర్తి వివరాల్లోకి సంఘారెడ్డి జిల్లా కంగ్టి మండలం రాసోల్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ కుటుంబ అవసరాల కోసం ప్రైవేట్ ఫైనాన్సర్‌ల వద్ద కొంత మొత్తంలో అప్పు తీసుకుంది. సకాలంలో చెల్లించలేదని ప్రైవేట్ ఫైనాన్సర్స్ ప్రభుత్వ ఆర్‌బిఐ నిబంధనలను ఉల్లఘించి ఇష్టారాజ్యంగా ప్రజల నుండి అధిక మొత్తంలో వడ్డీ వసూలుచేస్తున్న ప్రైవేట్ ఫైనాన్సర్‌లు చట్టాన్ని చేతిలోకి తీసుకుని 50సంవత్సరాలు వయస్సు దాటిన అంగన్వాడీ టీచర్‌ను గ్రామస్తుల ముందు అరాచకం సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, అడ్డువచ్చిన వారిని పక్కకు నెట్టివేసి అంగన్వాడీ టీచర్‌ను చెట్టుకు కట్టేసి హింసించిన సంఘటన సభ్యసమాజాన్ని దిగ్భ్రాంతికి గురుచేసింది. ఈ సంఘటనతో మహిళలకు రక్షణ లేదా అంటూ సూటిగా సమాజం ప్రశ్నిస్తుంది. ఈ అవమానకర సంఘటన మంగళవారం జరుగగా, గురువారం వెలుగులోకి వచ్చినట్లు బాధితురాలు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మహిళ అని చూడకుండా అవమానించిన ప్రైవేట్ ఫైనాన్సర్‌లపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవాలని మహిళలోకం డిమాండ్ చేస్తుంది. రాష్ట్రంలోని కరీంనగర్ పాత జిల్లా పరిధిలో నిబంధనలు ఉల్లఘించి పుట్టగొడుగుల్లా పుట్టికొచ్చిన ప్రైవేట్ ఫైనానర్స్‌లు ప్రజల నుండి అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని, ప్రజలు గగ్గొలు పెడుతున్నారు. అంగన్వాడీ టీచర్‌కు జరిగిన ఈ అవమానకర సంఘటన పట్ల మహిళలు కన్నీంటి పర్యాంతమవుతున్నారు.

# పేదల కోసం నిరంతరం పరితపించిన నేత ముద్దసాని..

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మాజీ మంత్రి, దివంగత నేత ముద్దసాని దామోదర్ రెడ్డి అహర్నిశలు పేద ప్రజల కోసం పరితపించే వారని, ముద్దసాని దామోదర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని ప్రభుత్వ విప్, పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. వచ్చే ఏడాది 15వ వర్ధంతి నాటికి జిల్లాలోని ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంటలో దామోదర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేసి వేలాది మందితో సభ నిర్వహిస్తామని విజయ రమణారావు తెలియజేశారు. ముద్దసాని దామోదర్ రెడ్డి 14వ వర్ధంతి పురస్కరించుకొని మానకొండూరు మండలం సదాశివ పల్లి స్టేజి వద్ద నెలకొల్పిన కౌంస్య విగ్రహాన్ని ప్రభుత్వ విప్ విజయ రమణారావు, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథి పాల్గొన్న ప్రభుత్వ విజయ రమణారావు మాట్లాడుతూ..రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం దివంగత ముద్దసాని దామోదర్ రెడ్డి నిరంతరం కృషి చేశారని తెలిపారు. పేద ప్రజలు, కార్యకర్తల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుద్నామోదర్ రెడ్డి విగ్రహాన్ని ఎప్పుడో ఏర్పాటు చేయాల్సి ఉండేదని, అనివార్య కారణాలవల్ల కార్యరూపం దాల్చలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముద్దసాని దామోదర్ రెడ్డి 20 యేళ్ళు ఓటమెరుగని నేతగా కొనసాగరాని కొనియాడారు.

## దహార్దులకు చలివేంద్రం ఏర్పాటు..

**ఇల్లందుకుంట, ప్రభాతవార్త :**

బాల్య మిత్రుల సేవా సమితి ఆధ్వర్యంలో ఇల్లంతకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో చలివేంద్రాన్ని గురువారం జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీ నారాయణ, ఎస్ఐ క్రాంతి కుమార్, బాల్య మిత్రుల సేవాసమితిలోని మిత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుంచి ఇదే విధంగా చలివేంద్రాన్ని



ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. 2016 నాడు బాల్యమిత్రుల సేవా సమితి అని 198384 బ్యాచ్ జమ్మికుంట జెడ్పి ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు అందరం కలిసి ఒక సమూహంగా ఏర్పడి, కరోనా సమయంలో 41 రోజులు ఉదయము అల్పాహారము, మాస్కులు, సానిటైజర్లు ఉచితంగా పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. అదే స్ఫూర్తితో గత తొమ్మిది సంవత్సరాలుగా ఇల్లంతకుంటలో బాల్య మిత్రుల సేవాసమితి మిత్రుల సహాయ సహకారాలతో చలివేంద్రాన్ని దిగ్విజయంగా ఏర్పాటు చేస్తున్నామని, మునుముందు కూడా అనేక సేవా కార్యక్రమాలు చేయాలని సిఐ లక్ష్మీ నారాయణ, ఎస్సై క్రాంతి కుమార్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రుల సేవ సమితి నాయకులు రేపెల్లి సంపత్ కుమార్, గుండా సురేందర్, ముకిరాల సంపత్ రావు, హనుమన్ల కొమురయ్య, వట్టేపల్లి ప్రకాష్, మట్ట వాసుదేవ రెడ్డి, కళ్యాణం రవీందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో అంబేద్కర్ జయంతి వేడుకలకు ఉత్సవ కమిటీ ఏర్పాటు చేయాలి.....

### మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించిన టీజేఎస్ నాయకులు భానుచందర్, స్రవంతి...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:**

జమ్మికుంట పట్టణంలో ప్రతి సంవత్సరం నిర్వహించే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఈసారి ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ జన సమితి




(టి.జె.ఎస్) పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అరికిల్ల భానుచందర్, పార్టీ మహిళా విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి లు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. గత కొన్ని సంవత్సరాలుగా అంబేద్కర్ జయంతి వేడుకలు సరైన ఉత్సవ కమిటీ లేకుండా తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అపారమని, అలాంటి మహనీయుని జయంతి వేడుకలను గౌరవప్రదంగా, ఘనంగా నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ సంవత్సరం అంబేద్కర్ జయంతి వేడుకలకు ప్రత్యేక ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీ ఆధ్వర్యంలో సమగ్రంగా కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా నేత్రదాత పులవేణి కొమురయ్య సంస్మరణ సభ...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:**

నేత్రదాత పులవేణి కొమురయ్య సంస్మరణ సభను కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం హనుమండ్ల పల్లెలోని వారి నివాసంలో కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధుల ఆధ్వర్య



ంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర దాతకు నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులందరికి సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. కీర్తిశేషులు పులవేణి కొమురయ్య గత నెల 30న అనారోగ్యంతో మృతి చెందగా వారి నేత్రాలను దానం చేసి ఇద్దరి అంధులకు చూపును ప్రసాదించారు. గురువారం రోజున నేత్రదాత నివాసములో పులవేణి కొమురయ్య సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు యం. నరహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షులు మచ్చగిరి నరహరి, గర్రెపల్లి వెంకటేశ్వర్లు (డీలర్)నేత్ర అవయవ శరీర దానాలపై సభకు వచ్చిన బంధుమిత్రులకు అందరికీ అవగాహన కల్పించి, కుమారులు చంద్రయ్య, వెంకటేష్. కుమార్తెలు గండు దేవక్క, జిలుక పద్మ భార్య కేతమ్మ కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు, ముస్త్యాల జగదీశ్వర్, చిటికేసి శివానందయ్య, చిదురాల శ్రీనివాస్, వంగల రమేష్ యోగా సభ్యులు పాల్గొన్నారు.

## స్నేహానికి ప్రతీకగా నిలిచిన సహాయం..

### మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితులు..

**కమలాపూర్: ప్రభాత వార్త.**

కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన తెప్ప రవి ఈనెల 5న, గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు, వారి కుటుంబానికి అండగా నిలిచారు. తనతో కమలాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 198788 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చెందిన తోటి స్నేహితులు అంతా కలిసి జమ చేసిన 34 వేల రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా రవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రవి స్నేహితులతో పాటు గడిపిన చిన్ననాటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు. "స్నేహం అంటే ఒకరినొకరు కలుసుకోవడం కాదు, ఒకరి కోసం ఒకరు ఉండటం" అనే మాటలను సార్థకం చేస్తూ, తోటి స్నేహితుడి కుటుంబానికి సహాయం చేయడానికి ముందుకొచ్చిన స్నేహితులను గ్రామస్తులు ప్రశంసించారు.



## ఘనంగా ఎన్.ఎస్.యు.ఐ 56వ ఆవిర్భావ వేడుకలు..

**ఇల్లందుకుంట, ప్రభాతవార్త :**

హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందుకుంట మండల కేంద్రంలో నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్.ఎస్.యు.ఐ) 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల అధ్యక్షులు అన్వేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుమన్, సందీప్, తిరుపతి, అరుణ్, శివ, రాజు లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## డా॥బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ గా, పుల్ల శ్రీనివాస్ ఎన్నిక..

**కమలాపూర్: ప్రభాతవార్త.**

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ ఎన్నిక గురువారం కమలాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం నందు జరిగింది. ఈ ఎన్నికలో కమలాపూర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్ కమిటీ చైర్మన్



గా ఏకగ్రీవం గా ఎన్నిక అయ్యారు. వైస్ చైర్మన్ గా శనిగరపు వంశీ, కోశాధికారి గా కొయ్యడ అక్షయ్ ఎంపికయ్యారు. గౌరవ సలహాదార్లు గా మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, 13వ వార్డు సభ్యుడు పుల్ల శ్రీనివాస్, పుల్ల శోభన్ బాబు, పోలీస్ కానిస్టేబుల్ పుల్ల శంకర్, 16 వార్డు సభ్యుడు పుల్ల అయిలయ్య నియమితులయ్యారు. కమిటీ సభ్యులు గా పుల్ల రాజు, మాట్ల కల్యాణ్, ఒస్కుల పవన్ కళ్యాణ్, పుల్ల శ్రీకాంత్, జన్ను బిక్షపతి, మాట్ల సుధీర్ ఎంపికయ్యారు. నూతన అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎన్నిక కు సహకరించిన గ్రామ పెద్దలకు, ఉద్యోగులకు, యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ కమలాపూర్ గ్రామ పంచాయతీ పాలక వర్గం, ప్రజలు మరియు ప్రభుత్వ అధికారుల సహకారం తో అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను యువత కి చేరేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, ఆ దిశగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పోరాటం చేస్తామని తెలిపాడు.

## కొత్తపల్లిలో పారిశుద్ధ కార్మికులతో సమావేశ నిర్వహించిన మున్సిపల్ చైర్మన్...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి, రామన్నపల్లి, ధర్మారం



లలో పారిశుద్యం పనులు నిర్వహిస్తున్న కార్మికులతో గురువారం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరికి కేటాయించిన వార్డుల్లో వారు సమయానుకూలంగా తమ తమ పనులు త్వరితగతిన పూర్తిచేసుకోవాలని అలాగే మీయొక్క కౌన్సిలర్ వార్డు ప్రజలతో గౌరవంగా ఉండాలని సూచించారు. ఎండాకాలం దృశ్య వార్డులలో విధులు నిర్వహిస్తున్న సమయంలో సమయానికి నీరు కానీ నిమ్మరసం కానీ తీసుకోవాలని మీ ఆరోగ్యం విషయంలో మీదే బాధ్యత కాబట్టి మీ కుటుంబానికి మీరే పెద్ద దిక్కు కాబట్టి మీ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండి మీకు ఏదైనా పని విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే నాకు తెలుపాలని అన్నారు.

## రోడ్డు ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి క్షేత్రస్థాయి స్థల పరిశీలన చేసిన అధికారులు...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:**

దక్షిణ మధ్య రైల్వే సంస్థ వారు రైల్వే లైన్ విస్తరణ, అభివృద్ధి లో భాగంగా లెవల్ క్రాసింగ్ లైన్ ల వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఎల్ సి 20 లెవెల్ క్రాసింగ్ జమ్మికుంటమడిపల్లి గ్రాస్ రోడ్డు, ఎల్ సి 25 లెవెల్ క్రాసింగ్ బిజిగిర్ షరీఫ్ పాపయ్యపల్లి గ్రామ క్రాస్ వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జ్ ల నిర్మాణం కోసం గురువారం రైల్వే, రెవెన్యూ అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి గిర్దవార్లు సత్యనారాయణ, శంకర్ జిపిఓలు రెండు గ్రామాల సర్పంచ్ లు , మ్యకమల్ల తిరుమలవెంకటేష్ ,అమరగొండ నిర్మలబాబురావు పంచాయతీ కార్యదర్శులు మున్సిపల్ సిబ్బంది, రోడ్ సెక్టార్ రైల్వే భూసేకరణ నిపుణులు పి దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో సబ్ జైల్ ఖైదీలకు రక్త పరీక్షలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*
హుజురాబాద్ పట్టణంలోని సబ్ జైల్ లో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఖైదీలకు రక్త పరీక్షలు నిర్వహించినట్లు హుజురాబాద్ ప్రభుత్వ




ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి, హుజురాబాద్ ఇంచార్జి డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ గొట్టే శ్రావణ్ కుమార్ లు అన్నారు. గురువారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఖైదీలకు హెచ్ఐవి, సిఫిల్స్, హెపటైటిస్ బి, ఆర్బిఎస్, నేత్ర పరీక్షలు నిర్వహించామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ ప్రసాద్ రావు, చెల్పూర్ పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ తులసీదాసు, హుజురాబాద్ బస్తీ దవఖాన డాక్టర్ జరీనా, హెచ్ఈఓ విజయేందర్ రెడ్డి, ఏవో సదానందం, ఐసిటిసి కౌన్సిలర్ సుజాత, ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలిచిన సర్పంచ్ రాజు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*
అంగన్ వాడి కేంద్రంలో సొంత ఖర్చులతో వంట పాత్రలు, కుర్చీలు అందించి హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామ సర్పంచ్ కత్తుల రాజు ఆదర్శంగా నిలిచారు. గ్రామంలోని అంగన్ వాడి కేంద్రంలో చదువు



కునే పిల్లలకు వంటవారు అల్యూమినియం పాత్రలను ఉపయోగి స్తున్నారు. అల్యూమినియం పాత్రల్లో వంట చేయడం వల్ల పిల్లలకు పెద్దగా ప్రయోజనం ఉండదని, దీనివల్ల జీర్ణవ్యవస్థ కు ఇబ్బంది కలుగుతుందని భావించి తన గ్రామంలో అంగన్ వాడి పిల్లలు మరింత ఆరోగ్యంగా ఉండాలని భావించి గురువారం అంగన్ వాడి కేంద్రానికి సొంత ఖర్చులతో స్టైన్ లెస్ స్టీల్ పాత్రలు, కుర్చీలను అందజేశారు. ఇంతే కాకుండా హుజురాబాద్ సిడిపిఓ సుగుణకు మిగతా అంగన్ వాడి కేంద్రాలకు కూడా స్టీలు వంట పాత్రలు అందే పరిస్థితి ప్రభుత్వ నుండి చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరేడ్ల సర్వోత్తమ రెడ్డి, సుంకెనపల్లి రాము, ఎండి. హబీబ్, అంగన్ వాడి టీచర్లు బండి ఉషా, సుంకెనపల్లి అయిలయ్య, చల్లూరి రాధ, అంగన్ వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిష్కారం కానీ విద్యుత్ ఆర్టిసన్ సమస్యలను పరిష్కరించాలి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*
విద్యుత్ శాఖలో ఎంతో కాలంగా పరిష్కారం కానీ విద్యుత్ ఆర్టిసన్, అన్యానుడు పీస్ రేట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ కార్మికులు తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జేఏసి ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేస్తున్నారు. గురువారం వారి సమ్మె రెండో రోజుకు చేరింది. ఈ సందర్భ




ంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ... విద్యా అర్హతల ఆధారంగా ఆర్టిసన్ ఉద్యోగుల కన్వర్షన్ చేయాలని అన్నారు. ఆర్టిసన్లకు ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ కాకుండా ప్రస్తుతం ఉన్న ఓ అండ్ ఎం సర్వీస్ రూల్స్ అమలు చేయాలని అన్నారు. టీజీఎస్పీడీసీఎల్ లలో అన్‌మాన్డ్ వర్కర్లను ఆర్టిజన్లుగా విలీనం చేసుకోవాలని, విద్యుత్ సంస్థల్లో 2016 డిసెంబర్ 4వ తేదీ కంటే ముందు అన్ని అర్హతలు ఉండి పనిచేస్తూ, ఇప్పటికి ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులుగా కొనసాగుతున్న వారిని ఆర్టిసన్ గుర్తించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న పీస్ రేట్ కార్మికులకు జీవో నెం.11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని, 2026 పిఆర్సి వేతన సవరణ అమలు చేయాలని వారు కోరారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమ తమ డిమాండ్లను నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జేఏసి నాయకులు, డివిజన్ ఆర్టిజన్ కార్మికులు హన్మాండ్లు, కార్మికులు ఎస్పిఎం కార్మికులు మీటర్ రీడర్స్ పీసు రేట్ కార్మికులు, కంపెనీ అరగ్నైజింగ్ సెక్రటరి పల్లవేణి రవి, జిల్లా రిజినల్ సెక్రటరి పంజాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరికాదు..

*మహాదేవపూర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*
మహాదేవపూర్ మండల కేంద్రంలో ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఎస్ ఎఫ్ ఐ మండల కమిటీ సమావేశమై తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు విద్యార్థుల చదువుల అభివృద్ధికి గొడలిపెట్టని హైకోర్టు తీర్పును పునసమీక్ష చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు అన్నారు మాట్లాడుతూ.. ప్రైవేటు కళాశాలలు ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారని, అలాంటిది ప్రైవేటు యాజమాన్యాల బకాయిలను చెల్లించకుండా నిరక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వకుండా విద్యార్థుల నుండి వసూళ్లు చేయాలనే తీర్పు సరైనది కాదని, అణాగారిన వర్గాల నుండి ఉన్నత విద్యలోకి వస్తున్న ప్రధానంగా ఈ ఫీజులు పొందే వారు పేద విద్యార్థులు వారిలో రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బిసి. మైనారిటీ విద్యార్థులలే ఈ పథకం కింద లబ్ది పొందుతున్నారని వారిని ఈ తీర్పు వల్ల మరింత వేధింపులు గురి అవుతారని ఎస్ఎఫ్ఐ పేర్కొంది.

## ప్లాస్టిక్ నివారణ పై అవగాహన

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*
హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని ఆధ్వర్యంలో గురువారం హుజురాబాద్ మున్సిపల్ సమావేశ మందిరంలో పట్టణములోని వర్తక వాణిజ్య వ్యాపారులు, ఫంక్షన్ హాలు యజమానులతో ప్లాస్టిక్ నివారణ పై అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనల ప్రకారం హుజురాబాద్ పురపాలక సంఘము పరిధిలో 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను అమ్మడం గానీ, వినియోగించడం గానీ చేయరాదని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన అనర్థాలు ఉన్నాయన్నారు. పట్టణ పరిధిలో గల ప్రతి ఫంక్షన్ హాలు వారు ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు వినియోగించరాదని వారి ఫంక్షన్ హాలు ముందు తప్పని సరిగా ప్లాస్టిక్ నిషేధం పై బ్యానర్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈనెల 26 నుండి పట్టణంలో ప్లాస్టిక్ నివారణ కోసం మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తారని, ఎవరైనా నిబంధనలను అతిక్రమించినట్లయితే వారికి రూ. 5,000 ల నుండి రూ. 25,000 ల వరకు జరిమానా విధించబడునని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ పి. వినయ్, సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్, సానిటరీ జవాన్లు ఆర్. సుధీర్, పి. రాజు, పి. అనిల్. టి. కుమారస్వామి. ఏ. రమేష్, ఇతర వర్తక వాణిజ్య వ్యాపారులు పాల్గొన్నారు.




## ఎన్నికల ఖర్చుల వివరాల్లో జాప్యం....

### -- 45 మంది అభ్యర్థులకు నోటిసులు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*
ఇటీవల జరిగిన హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల్లో 45 మంది అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల వివరాలను



అందించలేదని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎం. మనోహర్ అన్నారు. గురువారం ఆయన హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతూ... గత మున్సిపల్ ఎన్నికల్లో 143 మంది అభ్యర్థులు కౌన్సిలర్లుగా పోటీ చేశారని అన్నారు. వారు ఎన్నికల్లో ఖర్చు చేసిన వివరాలను మార్చి 29 తేదీలోగా ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎండి. జలాలుద్దీన్ అక్బర్ కు అందించాల్సి ఉందని, కానీ చివరి తేది ముగిసే వరకు కేవలం 98 మంది మాత్రమే తమ ఎన్నికల ఖర్చుల వివరాలను అధికారులకు అందించారని అన్నారు. ఖర్చుల వివరాలు అందించని 45 మంది అభ్యర్థులకు నోటీసులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఖర్చుల వివరాల గురించి ఎన్నికల సంఘానికి నివేదించామని, ఆ నివేదికను మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ కు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ ఎండి. జల్లాలోద్దీన్ అక్బర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఖాకీలకు కన్నం....

### .లేని పోలీస్ ల పేరుపై డబ్బులు దండుకున్న ఉద్యోగి

### కమిషనరేట్ ఉద్యోగి నిర్వాకం

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*
సైబర్ వల విసిరి సాధారణ జనాల డబ్బులు కొల్లగడుతుంటే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సవాల్గా మారిన సైబర్ నేరాలను అడ్డుకునే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. సాధారణ జనాలకు న్యాయం చేసే పనిలో పోలీసులు ఉంటే పోలీస్ శాఖ లోనే పనిచేసే ఓ ఉద్యోగి లేని పోలీసుల పేరిట ఖజానాకు కన్నం పెట్టిన ఘటన కమిషనరేట్ కార్యాలయంలో సంచలనం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మరణించిన సిబ్బంది పేర్లతో జీతాలు డ్రా చేస్తూ ప్రభుత్వ ధనాన్ని కాజేస్తున్న భారీ కుంభకోణాన్ని అధికారులు వెలికితీశారు. సుమారు రూ. 1,40,18,308/ మేర నిధుల దుర్వినియోగం జరిగినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ విచారణలో తేలింది. గతంలో పేసెక్షన్‌లో పనిచేసిన ఒక పోలీసు ఉద్యోగి మరణించిన ముగ్గురు కానిస్టేబుళ్ల ఎంప్లాయీ ఐడీలను ఉపయోగించి పోర్టల్‌లో ఇతరుల పేర్లను చేర్చారు. నిందితుడు ప్రైవేట్ బ్యాంకుల్లో నకిలీ ఖాతాలు తెరిచి, తన వ్యక్తిగత మొబైల్ నంబర్లను అనుసంధానించడం ద్వారా 2022 నుండి 2026 వరకు ప్రభుత్వ జీతాల సొమ్మును అక్రమంగా పొందారు. అక్రమంగా వచ్చిన సొమ్ముతో పర్సనల్ లోన్లు పొందడమే కాకుండా, నగదును వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నట్లు గుర్తించారు. ఈ ఘటనపై సిపి గౌష్ ఆలం ఆదేశాల మేరకు బాధ్యుడైన పోలీసుఉద్యోగిపై కరీంనగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నాలుగు ఏళ్లుగా ఖజానా కు కన్నం పెడుతున్న గుర్తించలేదంటే సిపిఓ సిబ్బందిలో మరికొందరి ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. ఇంకా ఎవరెవరికి కుంభకోణంలో సంబంధాలు ఉన్నాయని అంతర్గత విచారణ జరుపుతున్నామని, పూర్తి విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ ఒక ప్రకటనలో తెలిపారు.



# పేదల కోసం నిరంతరం పరితపించిన నేత ముద్దసాని..

**దామోదర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం..**

**వచ్చే వర్ధంతి నాటికి జమ్మికుంటలో ముద్దసాని విగ్రహం..**

**ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు..**

**విగ్రహావిష్కరణలో ప్రభుత్వ విప్ విజయ రమణారావు,ఎమ్మెల్యేలు కవ్వంపల్లి,గంగుల..**

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మాజీ మంత్రి, దివంగత నేత ముద్దసాని దామోదర్ రెడ్డి అహర్నిశలు పేద ప్రజల కోసం పరితపించే వారని, ముద్దసాని దామోదర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని ప్రభుత్వ విప్, పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. వచ్చే ఏడాది 15వ వర్ధంతి నాటికి జిల్లాలోని ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంటలో దామోదర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేసి వేలాది మందితో సభ నిర్వహిస్తామని విజయ రమణారావు తెలియజేశారు. ముద్దసాని దామోదర్ రెడ్డి 14వ వర్ధంతి పురస్కరించుకొని మానకొండూరు మండలం సదాశివ పల్లి స్టేజి వద్ద నెలకొల్పిన కొంస్య విగ్రహాన్ని ప్రభుత్వ విప్ విజయ రమణారావు, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథి పాల్గొన్న ప్రభుత్వ విజయ రమణారావు మాట్లాడుతూ..రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం దివంగత ముద్దసాని దామోదర్ రెడ్డి నిరంతరం కృషి చేశారని తెలిపారు. పేద ప్రజలు, కార్యకర్తల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుద్నామోదర్ రెడ్డి విగ్రహాన్ని ఎప్పుడో ఏర్పాటు చేయాల్సి ఉండేదని, అనివార్య కారణాలవల్ల కార్యరూపం దాల్చలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముద్దసాని దామోదర్ రెడ్డి 20 యేళ్ళు ఓటమెరుగని నేతగా కొనసాగరాని కొనియాడారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డితోపాటు తను కూడా ఈ స్థాయిలో నేడు ఉన్నామంటే ఆయన పెట్టిన రాజకీయ భిక్ష అన్నారు. ప్రజలతో, పార్టీ నాయకులు కార్యకర్తలతో ఎలా ఉండాలో, వారికి దగ్గరగా ఉండి ఎలా పనులు చేయాలో దామోదర్ రెడ్డిని చూసి నేర్చుకున్నామన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ప్రతిపక్ష హోదాలో ఉన్నటువంటి ఏకైక ఎమ్మెల్యే ముద్దసాని దామోదర్ రెడ్డి అని, 1994లో జరిగిన ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. ముద్దసాని దామోదర్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, రైతుల అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు. కమలాపూర్ నియోజకవర్గంలో ముద్దసాని దామోదర్ రెడ్డి వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారని అన్నారు. తమను నమ్ముకున్న రైతులకు కార్యకర్తలకు అండగా నిలిచిన నేత ముద్దసాని అన్నారు. ఆయన నియోజకవర్గంలో రైతులకు ఎలాంటి కష్టాలు కలగవద్దని నిరంతరం ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీరు అందించాలని తెలిపారు. ఆనాడు గ్రామాల్లో నక్సలైట్ల ఉద్యమం కొనసాగుతున్న సందర్భంలో చాలామంది యువకులు గ్రామాల్లో ఉండలేని పరిస్థితి నెలకొన్నదన్నారు. పార్టీ కార్యకర్తలు ఎన్కౌంటర్ల పాలు కాకుండా, పోలీసు దెబ్బలు తినకుండా కంటికి రెప్పలా కాపాడుకున్నారని గుర్తు చేశారు. తనను నమ్ముకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు న్యాయం చేశారని అన్నారు. ఆయన ఒక్క పిలుపు ఇస్తే పదివేల మంది కార్యకర్తలు ఒక చోటికి చేరేవారన్నారు. కమలాపూర్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటలా తయారు చేశారని, నేటికీ కమలాపురంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవలేదన్నారు. రెండు దశాబ్దాల పాటు వరుస విజయాలతో దూసుకుపోయిన దామోదర్ రెడ్డి, 2004 ఎన్నికల్లో అనారోగ్య కారణాల వల్లనే ఆయన ఓటమి చెందారని తెలిపారు. దామోదర్ రెడ్డి భౌతికంగా లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన గురించి తలవని ఊరు, మనిషి లేడని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రెండు దశాబ్దాల పాటు సుదీర్ఘకాలంగా ఎమ్మెల్యేగా మంత్రిగా పని చేసిన ముద్దసాని దామోదర్ రెడ్డి పేద ప్రజల పక్షపాతి అన్నారు ముద్దసానిది మా పక్క ఊరే కావడంతో ఆయన వద్దకు ఏ పనికి వెళ్లినా కూడా కాదనకుండా చేశారని గుర్తు చేశారు. ఆయనను నమ్ముకున్న పార్టీ కార్యకర్తలు, ప్రజలకు ఎంతో సేవ చేశాడని తెలిపారు . ముద్దసాని దామోదర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తున్న ప్రభుత్వ విప్ విజయ రమణారావు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడతామని సత్యనారాయణ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాను శాసించిన ఏకైక నాయకుడు దామోదర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పాతుపల్లి ఎల్లయ్య, హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి వోడితెల ప్రణవ్ బాబు, దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులు రిటైర్డ్ ఐఏఎస్ ముద్దసాని పురుషోత్తం రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, రైతు ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, వివిధ పార్టీల నాయకులు కొత్తూరి జగన్ గౌడ్, వాసాల రమేష్, డాక్టర్ పి. రవీందర్ రావు, కర్రు నాగయ్య, మాదాడి శ్రీనివాస్ రెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఒగ్గు దామోదర్,ఆకుల నరసయ్య, గర్రెపల్లి మాజీ సొసైటీ చైర్మన్ కళ్లేపల్లి జానీ, పడాల అజయ్, కట్టంగూరి శ్రీకాంత్ రెడ్డి, రామస్వామి, రఘు, ఆకుల ఉదయ్, గోపు మల్లారెడ్డి, రవి యాదవ్, కంది అశోక రెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, చింతల లక్ష్మారెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, కొంఢ్ర స్వరూప, మండల సర్పంచులు పెంచాల కిషన్ రావు, ఎడ్ల సత్యనారాయణ, బుర్ర శ్రీధర్ గౌడ్, పడాల సత్యనారాయణ, మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# దళితుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**కేవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ డిమాండ్**

*నేలకొండపల్లి, ఏప్రిల్ 9ప్రభాతవార్త:*

రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే కృషి చేయాలని కేవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవనం నందు కేవిపిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో పాపిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమ య్యాయని విమర్శించారు. అనేక దళితవాడలలో నేటికీ ప్రజలు మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో పాలక ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆయన విమర్శించారు. దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం రాజ్యాంగాన్ని రూపొందించిన బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని ఆయన చెప్పారు. మహనీయు జయంతి ఉత్సవాలలో అణగారిన వర్గాల ప్రజలంతా అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు స్టాలిన్, నాయకులు నూకల కృష్ణయ్య, కాల్వ కోటేశ్వరరావు, అజయ్ కుమార్, ఉపేందర్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# తండ్రిని కోల్పోయినా.. తల్లి ప్రోత్సాహంతో ఉద్యోగం సాదించిన యువకుడు

**చిన్ననాగారం యువకుడికి కేంద్ర ప్రభుత్వ కొలువు..**

**యువతకు ఆదర్శంగా శ్రావణ్ కుమార్**

*ఇనుగుర్తి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:*

నిరుపేద కుటుంబంలో పుట్టినా.. కష్టాలను ఎదురొడ్డి, పట్టుదలతో చదివి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు ఓ యువకుడు. మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన బైరు శ్రావణ్ కుమార్ (సిద్దు) తన అద్భుత ప్రతిభతో గ్రామానికి, మండలానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టి నేటి యువతకు ఆదర్శంగా నిలిచాడు. బుధవారం సాయంత్రం విడుదలైన ఖిస్టాఫ్ సెలక్షన్ కమిషన్ఖి తుది ఫలితాలలో శ్రావణ్ కుమార్ సత్తా చాటాడు. జాతీయ స్థాయిలో ఆల్ ఇండియా 7078వ ర్యాంకు, అలాగే ఓబీసీ కేటగిరీలో 2837వ ర్యాంకు సాధించాడు. ఈ అద్భుతమైన ర్యాంకుతో ప్రతిష్టాత్మక మైన ఖిఆఫీస్ సూపరింటెండెంట్ఖి పోస్టుకు ఆయన అర్హత సాధించాడు. శ్రావణ్ కుమార్ ది అత్యంత నిరుపేద కుటుంబం. పైగా గత



రెండేళ్ల క్రితం తండ్రి బైరు వెంకన్న మృతి చెందడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ శ్రావణ్ కుంగిపోలేదు. తల్లి యాకలక్షి మ్మ ఇచ్చిన ప్రోత్సాహం, తనపై తనకున్న ఆత్మవిశ్వాసం, అంతులేని పట్టుదలతో రేయింబవళ్లు కష్టపడి చదివాడు. తండ్రి లేని లోటును అధిగమించి, కేంద్ర ప్రభుత్వ శాఖలో సగర్వంగా కొలువు దక్కించు కున్నాడు. తండ్రి మరణించినా లక్ష్యం నుంచి పక్కకు తప్పుకోకుండా ఉన్నత ఉద్యోగం సాధించిన శ్రావణ్ కుమార్ ను చూసి మండల ప్రజలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యువతకు ఆదర్శప్రాయంగా నిలిచిన శ్రావణ్ ను, అతనికి అండగా నిలిచిన తల్లి యాకలక్షి మ్మని పలువురు ప్రముఖులు, గ్రామస్తులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

# మానవత్వం చాటుకున్న ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్

**ఆపత్కాలంలో అండగా యువత..**

**మృతుడి కూతుళ్ళకు రూ.10 వేల ఆర్థిక సాయం**

*ఇనుగుర్తి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:*

ఇనుగుర్తి మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మట్టపల్లి మధు కుటుంబానికి స్థానిక ఖిఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ఖి సభ్యులు బాసటగా నిలిచారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి శోకసంద్రంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే సదుద్దేశంతో యువత ముందుకు రావడం స్థానికంగా పలువురి మన్ననలు పొందింది. మధు దశ దిన కర్మ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ బాధ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఇద్దరు కుమార్తెలకు భరోసా కల్పిస్తూ, వారి అవసరాల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో తోటివారికి సహాయం చేయడమే తమ అసోసియేషన్ ముఖ్య ఉద్దేశమని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ బాధ్యులు పెండ్లి మహేందర్, పెండ్యాల మహేష్, వల్లంల రాజేందర్, గడ్డం సునీల్, ఆవుల జితేందర్, మట్టపల్లి హరీష్, గడ్డం ప్రేమ్, మట్టపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

